## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తోలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సాప్ ద్వారా పంపగలరు



# తొలి ఆకాంక్ష

TGTEL/25/A1964

akankshanews.com

తెలుగు సంచలన దిన పత్రిక



## రిపోర్టర్లు కావలెను

సామాన్యుడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా మాతవంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాల్లో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు | మండల | నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number : 9908333465.8333818121



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 80 ఎడిటర్ :పెనుగొండ సతీష్ గురువారం 30 అక్టోబర్ 2025 పేజీలు 8 వెల 5.00




జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ- కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక

# మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి

- 31న ప్రమాణ స్వీకారానికి రంగం సిద్ధం
- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానం
- సిఎం రేవంత్‌తో అజారుద్దీన్ భేటీ



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 29 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక పన్నుతోంది. ఇంతకాలం కేబినేట్‌లో మైనార్టీలకు చోటుదక్కలేదు. తాజాగా మహమ్మద్ అజహరుద్దీన్ కు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయించింది. శుక్రవారం తెలంగాణ మంత్రివర్గ విస్తరణ కార్యక్రమం జరగనుంది. అజహరుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం. ఈ మేరకు రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు తెలిసింది. ఇదిలావుంటే తాజాగా అజారుద్దీన్‌ను సిఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలుసుకోవడం, వార్తలకు బలం చేకూరింది. తనకు మంత్రి పదవి ఇవ్వాలన్న నిర్ణయంపై ధన్యవాదాలు తెలిపినట్లు తెలుస్తోంది. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరుగుతోంది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి

2 లో



## మొంథా ప్రభావంతో తెలంగాణలో వర్షాలు

- ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్లు చేయండి
- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సిఎం ఆదేశం

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 29 : మొంథా తుపాను తీవ్ర వాయుగుండంగా మారి భారీ వర్షాలు కురుస్తున్నాయి. తెలంగాణలో కూడా దాని ప్రభావం తీవ్రంగా ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. తీరం దాటిన తుఫాన్ భద్రాద్రి కొత్తగూడం మీదుగా తెలంగాణలో ప్రవేశించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణలో వాయుగుండం ప్రభావంపై సీఎం అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని.. దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల కల్లాల్లో ధాన్యం ఆరబోసినందున ఎటువంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల్లో ప్రభావం ఎక్కువగా ఉండటంతో పాటు.. హైదరాబాద్,

2 లో

## అలా అయితే కృష్ణా నదిలో క్రికెట్ ఆడుకోవడమే..: కవిత

(ఆకాంక్ష న్యూస్)

మహబూబ్ నగర్, అక్టోబర్ 29: భౌగోళిక తెలంగాణ సాధించుకున్నామని.. కానీ సామాజిక తెలంగాణ సాధనలో

2 లో




# మొంథా తుఫాన్ ప్రభావం

- హైదరాబాద్‌లో పలుచోట్ల భారీ వర్షం
- అప్రమత్తంగా ఉండాలని అధికారుల హెచ్చరిక

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 29 : హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో తెల్లవారుజాము నుంచి భారీ వర్షం కురిసింది. మొంథా తుఫాన్ ప్రభావంతో నగరం ముసురేసింది. పలుచోట్ల గట్టిగానే కురిసింది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. నగరంలో కురుస్తున్న వర్షం వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. తరచూ.. సీవరేజీ ఓవర్ ఫ్లో అయ్యే మ్యాన్ హోల్స్ గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ముంపునకు గురైన ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ దగ్గర హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. డీప్ మ్యాన్‌హోల్స్ దగ్గర సీవరేజి సూపర్‌వైజర్లు ఉండేలా ఆదేశాలు జారీ చేశారు. నగర ప్రజలు ఎలాంటి పరిస్థితుల్లోనూ మ్యాన్‌హోల్స్ మూతలను తెరవకూడదని అశోక్ రెడ్డి



సూచించారు. ఎమర్జన్సీ కోసం జలమండలి హెల్ప్ లైన్ 155313కి కాల్ చేయాలని ఆయన కోరారు. జంట జలాశయాల గేట్లు ఎత్తిన నేపథ్యంలో జలమండలి అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాగా, మొంథా తుఫాన్ ప్రభావం కారణంగా తెలంగాణలోని పలు చోట్ల భారీ వర్షాలు కురుస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే నగరంలో గత కొన్ని రోజులుగా వర్షాలు పడుతున్నాయి. హైదరాబాద్

2 లో



## తెలుగు రాష్ట్రాలకు మరో ముప్పు

- ఫ్లాష్ ఫ్లడ్ హెచ్చరికలు చేసిన వాతావరణ శాఖ
- ప్రజలు వాతావరణ సూచనలు పాటించాలని హెచ్చరిక

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 29 : తెలుగు రాష్ట్రాలకు మరో ముప్పు పొంచి ఉంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు ఫ్లాష్ ఫ్లడ్ వచ్చే అవకాశం ఉందని భారత

2 లో

## మరో 51మంది మావోల లొంగుబాటు



(ఆకాంక్ష న్యూస్)

రాయ్‌పూర్, అక్టోబర్ 29 : ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో 51మంది మావోయిస్టులు లొంగిపోయారు. వారిలో 20మందిపై మొత్తంగా రూ.66 లక్షల రివార్డు ఉన్నట్లు పోలీసులు బుధవారం ప్రకటించారు. 51మందిలో తొమ్మిది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిలో పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఎ) బెటాలియన్ నెంబర్01 మరియు నెంబర్లు 01,02 మరియు 05కు చెందిన ఐదుగురు

2 లో

# అవసరమైతే తప్ప బయటకు రావద్దు



- వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయొద్దు
- పంటల విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి
- తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రభుత్వ సూచనలు పాటించాలి
- అధికారులతో సమీక్షించిన పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 29 : భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క సూచించారు. తుపాను ప్రభావంపై మహబూబాబాద్, ములుగు, అధికారులతో మంత్రి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పరిస్థితులు సమీక్షిస్తూ అత్యవసర చర్యలకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. పలు రైళ్లు నిలిచిపోయినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తుపాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు.. ప్రభుత్వ సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. మొంథా తుఫాను నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని సీతక్క దిశానిర్దేశం చేశారు. తుఫాను పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అత్యావసర చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉన్న మహబూబాబాద్, ములుగు జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులతో మంత్రి

2 లో



## మూడు జిల్లాల్లో నేడు స్కూళ్లకు సెలవు

- సిద్దిపేట, హన్మకొండ, ములుగులకు వర్తింపు


(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,అక్టోబర్29 : మొంథా తుఫాన్ ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు

2 లో

## తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత

- వరంగల్- ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు




(ఆకాంక్ష న్యూస్)

వరంగల్, అక్టోబర్ 29 : మొంథా తుపాను ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు వరంగల్‌- ఖమ్మం ప్రధాన రహదారిపై భారీగా వరదనీరు చేరింది. ప్రధాన రహదారిపై వర్షం నీరు చేరటంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. దీంతో

2 లో

## రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్కులు

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 29 : తీరం దాటిన మొంథా తుఫాన్ ఎఫెక్ట్‌తో తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.. తీర ప్రాంతాల జిల్లాలో విధ్వంసం సృష్టించిన మొంథా మిగతా జిల్లాల్లోనూ తీవ్ర పంట నష్టాన్ని మిగిల్చింది. ఇక, తుఫాన్ ప్రభావంతో ఈస్ట్ కోస్ట్, సౌత్ సెంట్రల్ రైల్వే పరిధిలో పెద్ద సంఖ్యలో రైళ్లను పూర్తిగా రద్దు చేయాల్సిన పరిస్థితి.. కొన్ని రైళ్లను దారిమళ్లించగా కోస్తా ప్రాంతాలు విజయవాడ మీదుగా నడవాల్సిన చాలా రైళ్లను రద్దుచేశారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ప్రధాని రైల్వే స్టేషన్లలో హెల్ప్ డెస్కులను ఏర్పాటు చేసింది రైల్వే శాఖ.




## 8వ వేతన సవరణ సంఘంతో గొప్ప నిర్ణయం

- కేబినేట్ నిర్ణయంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి హర్షం

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 29 : కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతన సవరణ దిశగా కేంద్ర కేబినెట్ తీసుకున్న కీలక నిర్ణయంపై కేంద్రమంత్రి జీ. కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 8వ వేతన సవరణ సంఘం విధివిధానాలను ఆమోదించినందుకు కేంద్ర కేబినెట్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన స్పందించారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' అనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ నినాదం ఆధారంగా దేశంలోని ప్రతివర్గం సమగ్రాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కృషికి సరైన గుర్తింపు ఇవ్వడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఈ నిర్ణయం కీలక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. వేతన సవరణతో ఉద్యోగుల్లో ఉత్సాహం పెరగడంతో పాటు, కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉత్పాదకత పెరిగి ప్రజా సేవల నాణ్యత మరింత మెరుగవుతుందన్నారు. ఉద్యోగుల ఆర్థిక స్థితి మెరుగుపడటం ద్వారా దేశీయ వినియోగం పెరిగి, ఆర్థిక వృద్ధికి కూడా ఊతమిస్తుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో ప్రభుత్వం ప్రజల సంక్షేమం, ఉద్యోగుల

2 లో

# స్పామ్ కాల్స్‌కు ఇక చెక్

## - మోసపూరిత కాల్స్ సులువుగా గుర్తింపు - ట్రాయ్ ఆధ్వర్యంలో ట్రూకాలర్ సేవలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 29 : భారత టెలికమ్యూనికేషన్ రంగంలో ఒక కీలక మార్పు రాబోతోంది. ఇకపై కాల్ వచ్చే సమయంలో నంబర్‌తో పాటు కాలర్ పేరు కూడా కచ్చితంగా కనిపించేలా ట్రాయ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. స్పామ్ కాల్స్‌ను అరికట్టే దిశగా కాలింగ్ నేమ్ ప్రజెంటేషన్ సేవను డీఫాల్ట్ ఫీచర్‌గా ప్రవేశ పెట్టాలని ట్రాయ్ అంగీకరించింది. అక్టోబర్ 28న విడుదలైన ఈ నిర్ణయం ప్రకారం ఇకపై కాల్ చేసిన వారి పేరు నంబర్‌తో పాటు రిసీవ్ చేసుకొనే వ్యక్తికి స్పష్టంగా కనిపిస్తుంది. ఈ సేవ అమలుకు సంబంధించిన చర్చలు చాలా కాలంగా కొనసాగుతున్నాయి. సేవ సాధ్యాసాధ్యాలపై సిఫార్సులు ఇవ్వాలని టెలికమ్యూనికేషన్స్ విభాగం 2022 మార్చిలో ట్రాయ్‌ను సంప్రదించింది. ఆ తర్వాత 2024 ఫిబ్రవరిలో ట్రాయ్ తన తొలి సిఫార్సులను సమర్పించగా.. 2025 సెప్టెంబరులో ఆని పునఃపరిశీలన కోరింది. ఈ నేపథ్యంలో ట్రాయ్ తాజాగా ఇచ్చిన సమాధానంలో ప్రభుత్వ సూచనలను పరిగణనలోకి తీసుకుని కొన్ని కీలక మార్పులతో తన మునుపటి సిఫార్సులను పునరుద్ధరించింది. ఈ సేవ ప్రధానంగా మోసపూరిత, స్పామ్ కాల్స్‌ను అరికట్టడమే లక్ష్యంగా దశలవారీగా ప్రవేశపెట్టబడుతుంది. ఇది అన్ని వినియోగదారులకూ డీఫాల్ట్‌గా యాక్టివ్‌గా ఉంటుంది. కానీ, అవసరమైతే ఆప్షనల్‌గా డిసేబుల్ చేసుకునే అవకాశం ఉంటుంది. వినియోగదారుల పేర్లు ఐజఅ ధృవీకరించిన వివరాల ఆధారంగా చూపిస్తాయి. లైసెన్సింగ్ నియమాల్లో కాలింగ్ లైన్ ఐడెంటిఫికేషన్ నిర్వచనాన్ని విస్తరించి.. కాలింగ్ నేమ్ ను కూడా చేర్చనున్నారు. గోప్యత రక్షణలో భాగంగా.. అఒఎఖీ ఎంచుకున్న వినియోగదారుల పేర్లు మాత్రం ప్రదర్శించబడవు.వ్యాపార వినియోగదారులు తమ ట్రేడ్ నేమ్ లేదా ట్రేడ్‌మార్క్‌ను కాలర్ ఐడెంటిటీగా చూపించుకునే వీలు ఉంటుంది. కానీ, అది ప్రభుత్వ ధృవీకరణ ప్రక్రియకు లోబడి ఉంటుంది. అలాగే కొత్త మొబైల్ పరికరాల్లో ఫీచర్ తప్పనిసరిగా ఉండేలా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ తో సమన్వయం చేయాలని ట్రాయ్ ప్రకటించింది. ఈ సేవను అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం మార్గదర్శకాలకు అనుగుణంగా సప్లిమెంటరీ సేవగా వర్గీకరించారు. ట్రాయ్ తాజా నిర్ణయం మేరకు టెలికాం ఆపరేటర్లకు ఒక వారంలో కనీసం ఒక సర్కిల్‌లో సేవ ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ తర్వాత 60 రోజుల పైలట్ దశ పూర్తి చేసిన అనంతరం దేశవ్యాప్త రోల్‌అవుట్ జరగనుంది. ఈ కొత్త మార్పు ద్వారా కాల్ ట్రాన్స్‌పరెన్సీ పెరగడం, స్పామ్ లేదా మోసపూరిత కాల్స్‌ను సమర్థవంతంగా అరికట్టడం లక్ష్యంగా పెట్టుకున్నారు.

# అవసరమైతే తప్ప బయటకు రావద్దు

మొదటిపేజీ తరువాయి

సీతక్క మాట్లాడారు. తుఫాను కారణంగా అధికారులు చేపట్టిన చర్యలపై మంత్రి సీతక్క తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. చలిగాలులు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, స్వీయ నియంత్రణ పాటించాలని సూచించారు. రైతులు పంటల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మార్గనిర్దేశర చేశారు. పశువుల కాపరులు తమ పశువులని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. ప్రజలు వాగులు, చెరువులు దాటే ప్రయత్నం చేయొద్దని, నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. పలు చోట్ల రైళ్లు నిలిచిపోయినట్లు సమాచారం అందుతున్న క్రమంలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు ఆహారం, తాగునీరు వంటి అవసరాలు వెంటనే అందించాలని ఆదేశించారు. తుఫాను ప్రభావం తగ్గే వరకు ప్రజలు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలను పాటించాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావొద్దని మంత్రి సీతక్క సూచించారు.

# తెలుగు రాష్ట్రాలకు మరో ముప్పు

మొదటిపేజీ తరువాయి

వాతావరణ శాఖహెచ్చరికలు జారీ చేసింది. ఏపీ, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, విదర్భా ప్రాంతాలకు తక్షణ వరద ముప్పు పొంచి ఉందని ఐఎండీ ప్రకటించింది. రాబోయే కొన్ని గంటల్లో ఏపీ,తెలంగాణ, విద ర్భా, మరాఠవాడాలో తీవ్ర వర్షపాతం వల్ల వరద వచ్చే ఛాన్స్ ఉందనిపేర్కొంది. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచే అవకాశం ఉందని, వరద ప్రభావంతో రహదారులపై నీరు వచ్చి చేరవచ్చని వెల్లడించింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీర ప్రాంతమైన యానం తో పాటు గుంటూరు, ప్రకాశం జిల్లాలకు ఈ ముప్పు పొంచి ఉంది. తెలంగాణ రాష్ట్రంలో ఆదిలా బాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, కరీంనగర్, సిద్దిపేట, వరంగల్ అర్బన్, వరంగల్ రూరల్, జనగాం, యాదాద్రి భువనగిరి, మహబూ బాబాద్, మెదక్, మేడ్చల్-మల్కాజ్గిరి, పెద్దపల్లి జిల్లాలకు ఈ ప్రమాదం పొంచివుంది. మరాఠవాడా సమీప ప్రాంతాలలైన నాందేడ్, హింగోలి, పర్భణీ.విదర్భా ప్రాంతం కూడా ఫ్లాష్‌ఫ్లడ్ హెచ్చరికలో ఉన్నాయి. బుల్దానా, అకొలా, అమరావతి, వార్ధా, యవత్మాల్, నాగ్పూర్ జిల్లాలకు ఫ్లాష్ ఫ్లడ్ హెచ్చికలు జారీ అయ్యాయి. వరద ప్రభావిత ప్రాంతాలకు వెళ్లొదని.. వాగులు, కాల్వలు, చెరువుల దగ్గర తిరగవద్దని ఐఎండీ హెచ్చరించింది. ప్రయాణం ముందు వాతావరణ సమాచారం తెలుసుకోవాలని సూచించింది. రైతులు పంటలు, పశువులను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని.. స్థానిక అధికారులు అత్యవసర సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని వాతావరణ శాఖ సూచించింది. అత్యవసర పరిస్థితుల్లో ఆయా జిల్లాల డిజాస్టర్ కంట్రోల్ రూమ్, స్థానిక సహాయ కేంద్రానికి సమాచారం ఇవ్వాలని సూచనలు చేసింది. ఐఎండీ, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ నుంచి జారీ అయ్యే తాజా సమాచారం తప్పకుండా పాటించాలని భారత వాతవారణ శాఖ పేర్కొంది.

# మొంథా ప్రభావంతో తెలంగాణలో వర్షాలు

మొదటిపేజీ తరువాయి

ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నందున అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. గోల్కొండ, కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌లు నిలిచిపోవడం.. పలు రైళ్లను దారి మళ్లించినందున ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మొంథా తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయం చేసుకోవాలని... కలెక్టర్లు ఆయా బృందాలకు దిశా నిర్దేశర చేయాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని.. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సహాయక శిబిరాలకు తరలించాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రాణ, ఆస్తి, పశు నష్టం లేకండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హైదరాబాద్‌లో ప్రజల నుంచి వచ్చే వినతులు, ఫిర్యాదులపై జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది వెంటనే స్పందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించాలని.. నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు.పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించా లన్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షించాల న్నారు. వర్షం నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని పేర్కొన్నారు. వైద్యారోగ్య శాఖ తగినన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ - కాంగ్రెస్ పార్టీ మైనార్టీ పాచిక

మొదటిపేజీ తరువాయి



పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. కాంగ్రెస్ పార్టీ తరపున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు. ముస్లిం మైనార్టీ వర్గానికి ఏదో విధంగా మంత్రివర్గంలో స్థానం కల్పించాలనే ఆలోచనతో కాంగ్రెస్ అధిష్ఠానం ఉంది. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్ఠానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక ప్రక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపినట్టు సమాచారం. మంత్రివర్గ విస్తరణపై గత రెండ్రోజులుగా ఏఐసీసీలో విస్తృతంగా చర్చ జరిగినట్టు తెలుస్తోంది. అయితే బిసి రిజర్వేషన్లపై కసరత్తు జరుగుతున్న వేళ కేబినేట్‌లో బిసిల కోటాను పెంచాలని డిమాండ్ వచ్చింది. దీనిని కాంగ్రెస్ పట్టించుకున్నట్లు లేదు. మొదటి సారి ముఖ్యమంత్రితో పాటు 12 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఇటీవల జరిగిన మంత్రివర్గ విస్తరణలో ముగ్గురు మంత్రులుగా ప్రమాణం చేశారు. ప్రస్తుతం మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశం ఉండటంతో కాంగ్రెష్ అధిష్ఠానం ముస్లిం మైనారిటీకి అవకాశం కల్పించింది. ఒక వేళ గవర్నర్ కోటాలో అజాహరుద్దీన్‌కు అవకాశం దక్కని పక్షంలో.. త్వరలో కొన్ని ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత 6 నెలల్లో అజాహరుద్దీన్‌ను ఎమ్మెల్సీని చేసే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు భావిస్తున్నాయి. ఇంకా మిగిలి ఉన్న రెండు మంత్రి పదవులు ఏయే సామాజిక వర్గానికి ఇవ్వాలనే దానిపై కసరత్తు కొనసాగు తున్నట్టు తెలుస్తోంది. దీంతో బిసి సామాజిక వర్గాలు ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. రాజగోపాల్ రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, బీర్ల అయిలయ్యలు ఎప్పటి నుంచో మంత్రిపదవికి డిమాండ్ చేస్తున్నారు. అజారుద్దీన్ రాకతో ఇప్పుడు హైదరాబాద్‌కు చోటు దక్కినట్లు కానుంది.

# గూఢచర్యానికి పాల్పడుతున్న వ్యక్తి

## పసిగట్టి అరెస్ట్ చేసిన ఢిల్లీ పోలీసులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 29 :గూఢచర్యానికి పాల్పడడమే గాకుండా నకిలీ పాస్‌పోర్ట్ రాకెట్ నడుపుతోన్న 59 ఏళ్ల వ్యక్తిని దిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. విదేశీ అణు శాస్త్రవేత్తలతో అతడికి సంబంధాలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. నిందితుడి పేరు మహమ్మద్ అదిల్ హుస్సైనీగా గుర్తించారు.. ఇంకా రెండుమూడు మారుపేర్లతో విదేశాల్లోని అణుశాస్త్రవేత్తలను పలుమార్లు సంప్రదించినట్లు, పాక్ సహా పలు దేశాలకు పర్యటించినట్లు వెల్లడించాయి. అతడు భారత్‌కు చెందిన సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నాడని అధికారులు అనుమానిస్తున్నారు. తనిఖీల్లో భాగంగా అతడి నుంచి అసలు, నకిలీ పాస్‌పోర్టులను స్వాధీనం చేసుకున్నారు. దేశ భద్రతలో కీలకమైన సంస్థలకు సంబంధించిన ఐడీ కార్డులు కలిగిఉన్నట్లు గుర్తించారు. అతడి నెట్‌వర్క్ ఝార్ఖండ్‌లోని జంషెడ్‌పూర్ నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తోందని, అక్కడ నకిలీ ఐడీలు, పాస్‌పోర్టులను తయారుచేస్తున్నారని తెలిపారు.

# మరో 51మంది మావోల లొంగుబాటు

మొదటిపేజీ తరువాయి

సభ్యులు, ఏరియా కమిటీ మరియు గ్రూప్‌కు చెందిన ఏడుగురు సభ్యులు ఉన్నారు. స్థానిక సంస్థ స్క్వాడ్ (ఎల్ఒఎస్) గ్రూప్‌కు చెందిన ముగ్గురు సభ్యులు, ఒక మావోయిస్టు గ్రూప్ కమాండర్, మావోయిస్టుల బృందానికి చెందిన 14మంది సభ్యులు, 20మంది దిగువ స్థాయి సభ్యులు ఉన్నారని బీజాపూర్ ఎస్పి తెలిపారు. 2024 జనవరి నుండి, బీజాపూర్‌లో మొత్తం 650మంది మావోయిస్టులు జనజీవన స్రవంతిలో చేరారని, ఎన్‌కౌంటర్లలో 196మంది మరణించారని అన్నారు. 986మంది మావోయిస్టులను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు.

# అలా అయితే కృష్ణా నదిలో క్రికెట్ ఆడుకోవడమే..: కవిత

మొదటిపేజీ తరువాయి

మాత్రం ఒక అడుగు వెనుకనే ఉన్నామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. జాగృతి జనం బాట పేరిట చేపట్టిన పాదయాత్రలో భాగంగా బుధవారం మహబూబ్ నగర్‌లో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.. సామాన్యులకు కనీస వైద్యం అందించ లేని స్దితిలో ప్రభుత్వం ఉందన్నారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు మంజూరు చేయకపోవడం వల్ల పేద విద్యార్థులు చదువులు వదిలి ఇంటి వద్దే ఉంటున్నారని చెప్పారు. భూమి కోసం.. భుక్తి కోసం.. విముక్తి కోసం చేసిన ఉద్యమం విజయవంతమైందన్నారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో జాగృతి సంస్థ కీలక పాత్ర పోషించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం ఆసుపత్రులు, గురుకులాలను నడిపే స్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం లేదని విమర్శించారు. అధికారంలో అందరికీ వాటా దక్కాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ స్థానిక సంస్థ ఎన్నికల్లో వర్తిస్తుందా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల పరిస్థితి తేలడం లేదంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ముస్లిం, లంబాడిలు లేని మొట్టమొదటి కేబినెట్ ఇదంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేశారు.ఆత్మగౌరవం కలిగిన అధికారం కావాలని కవిత ఆకాంక్షించారు. అధికారం.. ఆత్మగౌరవం, సామాజిక తెలంగాణ నినాదంతో తెలంగాణ జాగృతి పోరాడుతుందని స్పష్టం చేశారు. విప్లవాత్మత చర్యల వల్ల సామాజిక తెలంగాణ సాధ్యమని స్పష్టం చేశారు. వివక్ష లేని సమాజం కోసం సామాజిక తెలంగాణ రావాలన్నారు. యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా?.. బీజేపీలో ఉన్నారో తెలియడం లేదని ఎద్దేవా చేశారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు వెంటనే పూర్తి చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ పథకం పనులు ఆలస్యం వల్ల పక్క రాష్ట్ర సీఎం చంద్రబాబు నాయుడు ఆ నీటిని తరలించుకు పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆల్మట్టి ప్రాజెక్ట్ ఎత్తు పెంచితే పాలమూరు జిల్లాలోని కృష్ణానదిలో క్రికెట్ ఆడుకోవల్సిందేనంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వెంటనే ఆల్మట్టి ఎత్తును అడ్డుకునేందుకు ప్రయత్నించాలంటూ సీఎం రేవంత్ రెడ్డికి కల్వకుంట్ల కవిత సూచించారు.రాష్ట్రంలో నిరుద్యోగుల కోసం జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. తేమ ఎంత ఉన్నా.. పత్తి, వడ్లు, ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధితో పని చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. అందుకోసం అన్ని రాజకీయ పార్టీల బృందాన్ని ఢిల్లీకి తీసుకు వెళ్లాలని డిమాండ్ చేశారు. అయితే తనకు బీఆర్ఎస్‌తో సంబంధం లేదని కుండ బద్దలు కొట్టారు. ఎంబీసీ కులాల స్వశక్తికరణే లక్ష్యంగా తెలంగాణ జాగృతి పనిచేస్తుందని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. అక్టోబర్ 26వ తేదీన జనం బాట పేరిట కవిత పాదయాత్ర ప్రారంభించిన సంగతి తెలిసిందే. 33 జిల్లాల్లోని మొత్తం 119 నియోజకవర్గాల్లో ఈ పాదయాత్ర కొనసాగనుంది. అంతకుముందు గన్ పార్క్‌లోని అమర వీరుల స్తూపానికి కవిత నివాళులర్పించి.. అనంతరం నిజామాబాద్ వెళ్లారు. నిజామాబాద్ నుంచి ఆమె ఈ యాత్రను చేపట్టారు.

# తెలంగాణలోని పలు జిల్లాల్లో కుండపోత

మొదటిపేజీ తరువాయి

ఆ రహదారిని పోలీసులు తాత్కాలికంగా మూసివేశారు. వరంగల్‌లోని శివనగర్, మైసయ్య నగర్, ఎన్ఎన్ నగర్, లక్ష్మీగణపతి, విశ్వనాథ్ కాలనీ, కాశీబుగ్గ, వివేకానంద కాలనీ, స్టేషన్‌రోడ్, బట్టల బజార్‌లో రోడ్లపైకి వరదనీరు చేరింది. వరంగల్ రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద నీరు భారీగా నిలిచింది. శివనగర్‌లో రహదారిపై వరద నీటితో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. వరంగల్ బస్టాండ్ చెరువును తలపిస్తోంది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షాల దృష్ట్యా హనుకొండ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. సహాయక చర్యల కోసం 79819 75495 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. వరంగల్ జిల్లా కల్లెడలో అత్యధికంగా 34 సెం.మీ వర్షపాతం నమోదైంది. హనుమకొండ, వరంగల్, మహబూబ్ బాద్, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, కరీంనగర్, సిరిసిల జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ తాజాగా రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, సూర్యాపేట, జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఖమ్మం-మహబూబాబాద్ జిల్లాల మధ్య నిలిచిన రాకపోకలు. ఖమ్మం- మహబూబాబాద్ జిల్లాల మధ్య వాల్యాతండా సమీపంలోని వంతెనకు ఆనుకుని ఆకేరు వాగు ప్రవహిస్తోంది. దీంతో ఇవాళ సాయంత్రం నుంచి రెండు జిల్లాల మధ్య అధికారులు రాకపోకలు నిలిపివేశారు. 'మొంథా' తుపాను వాయుగుండంగా బలహీనపడింది. గడచిన 6 గంటలుగా ఇది 12 కి.మీ వేగంతో కదులుతోంది. తెలంగాణ భూభాగంపై దీని ప్రభావం కొనసాగుతోంది. భద్రాచలానికి 50 కి.మీ, ఖమ్మం జిల్లాకు 110 కి.మీ దూరంలో ఇది కేంద్రీకృతమైంది. ఒడిశాలోని మల్కన్‌గిరికి 130 కి.మీ దూరంలో ఉంది. ఉత్తర వాయవ్య దిశగా కదిలి క్రమంగా బలహీనపడనుంది. దీని కారణంగా రాగల 12 గంటల్లో తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లో భారీ వర్షాలు పడనున్నాయి. తెలంగాణలో ఒకట్రెండు ప్రాంతాలకు ఆకస్మిక వరద హెచ్చరికలను విశాఖ వాతావరణ కేంద్రం జారీ చేసింది. పలు ప్రాంతాల్లో 35-45 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉంది.

# మొంథా తుఫాన్ ప్రభావం

మొదటిపేజీ తరువాయి

నగరంలో కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు అతలాకుతలం అవుతున్నారు. వర్షాలతో రోడ్లన్నీ చెరువులను తలపిస్తున్నాయి. మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లుతున్నాయి. పలు కాలనీలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. మరికొన్ని ప్రాంతాల్లో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. గచ్చిబౌలి, ఖాజాగూడ, నానక్‌రాంగూడ, ముషీరాబాద్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, గాంధీనగర్, కవాడిగూడ, భోలక్‌పూర్, అంబర్‌పేట, కాచిగూడ, నల్లకుంట, బర్కత్‌పురా, బీఎన్‌రెడ్డినగర్, మీర్‌పేట్, బాలాపూర్, బడంగ్‌పేట్, మహేశ్వరం, తుక్కుగూడ, పహాడీషరీఫ్, జవహర్‌నగర్, చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి, దోమలగూడలో వర్షం కురుస్తోంది. నగర వ్యాప్తంగా భారీ వర్షం కురుస్తుండటంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# 8వ వేతన సవరణ సంఘంతో గొప్ప నిర్ణయం



మొదటిపేజీ తరువాయి

ప్రయోజనాల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. ఆయన పేర్కొంటూ మోదీ గారు నాయకత్వం వహించిన తర్వాత 2016లో 7వ వేతన సవరణ కమిషన్ ద్వారా ఉద్యోగులకు అనుకూలమైన సంస్కరణలు తీసుకువచ్చారు. 2006లో జరిగిన 6వ పీఆర్సీలో కనీస వేతనం రూ.7 వేలుగా ఉండగా, 7వ పీఆర్సీలో దాన్ని రెండున్నర రెట్లు పెంచి రూ.18 వేలుగా నిర్ణయించారు. అంతేకాకుండా, కనీసం 3 శాతం ఇంక్రిమెంట్ తప్పనిసరిగా ఇవ్వాలనే నిర్ణయం కూడా మోదీ ప్రభుత్వంలోనే తీసుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు 8వ పీఆర్సీ ద్వారా కేంద్ర ప్రభుత్వం మరిన్ని మార్పులు తీసుకువచ్చిందని, ఈ నిర్ణయం ద్వారా 50 లక్షలకు పైగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షలకు పైగా పెన్షనర్లు లబ్ది పొందనున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ఉద్యోగుల సంక్షేమానికి, ఆర్థికాభివృద్ధికి ద్విగుణీకృత ఉత్సాహాన్ని నింపుతుందన్నారు.

# మూడు జిల్లాల్లో నేడు స్కూళ్లకు సెలవు

మొదటిపేజీ తరువాయి

కురుస్తున్నాయి. ముఖ్యంగా సిద్దిపేట, హన్మకొండ, ములుగు జిల్లాల్లో బుధవారం తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో నదులు, వాగులు పొంగిప్రవహిస్తున్నాయి. రహదారులపై నీరు చేరి రాకపోకలు అంతరాయం ఏర్పడింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అధికారులు అప్రమత్తమయ్యారు. జిల్లా కలెక్టర్లు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులు సంయుక్తంగా సమీక్ష నిర్వహించి, వర్షపాతం తీవ్రతను దృష్టిలో ఉంచుకుని గురువారం సిద్దిపేట, హన్మకొండ, ములుగు జిల్లాల్లోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రైవేట్ విద్యాసంస్థలు ఈ నిర్ణయానికి లోబడుతాయి. అలాగే వాతావరణ శాఖ హెచ్చరికలను పరిగణనలోకి తీసుకుని అధికారులు ప్రజలను జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తుఫాన్ ప్రభావం కొనసాగుతున్నందున అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని విజ్ఞప్తి చేశారు. తక్కువ ఎత్తు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతే సమీపంలోని సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. హన్మకొండ పట్టణంలోని పలు ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ములుగు జిల్లా ఏటూరు నాగారం, గోవిందరావుపేట, తాడ్వాయి, వెంకటాపురం మండలాల్లో వాగులు పొంగి రహదారులు తెగిపోయాయి. కొందరు గ్రామాలు రోడ్డు మార్గం ద్వారా సంబంధాలు కోల్పోయాయి. స్థానిక ఎన్‌డీఆర్ఎఫ్, ÷ర్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నారు. అధికారులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేసి, పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు.

# కరీంనగర్ డైరీలో బూజు పట్టిన పాల పదార్థాల విక్రయం

## - వినియోగదారుల ఆగ్రహం!

వేములవాడ, అక్టోబర్ 29 (ఆకాంక్ష): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలో ఉన్న కరీంనగర్ డైరీపై వినియోగదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాడైపోయి బూజు పట్టిన పాల పదార్థాలను ప్రజలకు విక్రయిస్తున్న ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది.వినియోగదారుడు సంటి రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం, సిరిసిల్ల%–%వేములవాడ ప్రధాన రహదారిపై ఉన్న డైరీ విక్రయశాఖలో తాను కొనుగోలు చేసిన దూద్ పేడ బూజు పట్టి పాడైపోయిందని వెల్లడించారు. దీనిపై వివరణ కోరగా, అక్కడి సిబ్బంది సరైన సమాధానం ఇవ్వకపోవడంతో ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతూ, ఆహార భద్రతా నిబంధనలను ఉల్లంఘిస్తూ కరీంనగర్ డైరీ సంస్థ ఇలాంటి నిర్లక్ష్యానికి పాల్పడిందని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, సంస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బూజు పట్టిన పాల పదార్థాలను ప్రజలకు విక్రయించడం అంటే ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడినట్టే" అని బాధిత వినియోగదారులు జింక శ్రీధర్, సోయాబ్ తదితరులు మండిపడ్డారు. ప్రజల ఆరోగ్య భద్రతను కాపాడే బాధ్యత అధికారులపై ఉందని వారు హెచ్చరించారు.ఈ ఘటనతో వేములవాడ పట్టణంలో వినియోగదారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. స్థానిక ప్రజలు ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

## - రొంపికుంట పంచాయతీ కార్యదర్శిను విధుల నుంచి తొలగింపు

## - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, అక్టోబర్–29(ఆకాంక్ష) : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సంబంధించి ఎటువంటి అక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు.బుధవారం కమాన్ పూర్ మండలం రొంపికుంట గ్రామం జూనియర్ పంచాయతీ కార్యదర్శి ఎం. తిరుపతి విధుల నుంచి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉత్తర్వులు జారీ చేశారు.వారధి సొసైటీ ఔట్ సోర్సింగ్ విధానం ద్వారా కమాన్ పూర్ మండలం రోంపికుంట గ్రామానికి జూనియర్ పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న ఎం.తిరుపతి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు వచ్చిన ఆరోపణల పై విచారణ చేసిన కలెక్టర్, అక్రమాలకు పాల్పడినట్లు తేలడంతో వెంటనే సంబంధిత ఔట్ సోర్సింగ్ ఉద్యోగ సేవలను టర్మినేట్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు చేస్తుందని, ఈ పథకం అమలులో ఎటువంటి అక్రమాలకు పాల్పడినా అత్యంత కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు.

# చందుర్తి పోలీసుల ఉక్కుపాదం

## - ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు అరెస్ట్

చందుర్తి, అక్టోబర్ 29 (ఆకాంక్ష): చందుర్తి మండల పరిధిలో ఇసుక అక్రమ రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఎలాంటి అధికారిక అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను చందుర్తి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ ఘటనపై చందుర్తి పోలీస్ స్టేషన్ ఎస్సై జె. రమేష్ ప్రకటనలో వివరాలు వెల్లడించారు. బుధవారం ఉదయం హెడ్ కానిస్టేబుల్ టి. రామస్వామి తన సిబ్బందితో కలిసి చందుర్తి మండలం ముడపల్లి గ్రామ శివారులో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో ఇసుకతో నిండిన ఒక ట్రాక్టర్‌పై అనుమానం వ్యక్తమైంది. వెంటనే ఆ వాహనాన్ని ఆపి పరిశీలించగా, ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నట్లు తేలింది.ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ పల్లెపు శ్రీకాంత్, ట్రాక్టర్ యజమాని పల్లెపు వెంకటేష్ (ముడపల్లి గ్రామానికి చెందినవారు)లను పోలీసులు పట్టుకున్నారు. అనంతరం స్థానిక పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి, ఇసుక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై రమేష్ తెలిపారు.ఇసుక అక్రమ రవాణాపై పోలీసులు మరింత కఠినంగా వ్యవహరిస్తారని, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరైనా అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జె. రమేష్ స్పష్టం చేశారు.

# పేద విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు కాంగ్రెస్ కుట్ర

## స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు విడుదల చేయాలని ఏబీవీపీ రాస్తారోకో





పెద్దవల్లిటౌన్. అక్టోబర్ 29(ఆకాంక్ష) : పేద విద్యార్థుల విద్యను దూరం చేసే కుట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం నిమగ్నమైందని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగులో ఉన్న రూ.7 వేల 500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు.ఈసందర్భంగా బండి రాజశేఖర్ మాట్లాడుతూ, ఏళ్ల తరబడి ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయక పోవడంతో విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అవుతున్నా, విద్యార్థుల పెండింగ్ బకాయిల చెల్లింపుపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని విమర్శించారు. రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విద్యార్థుల హక్కులు అని, వాటిని ఇవ్వకుండా పేద విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నారని మండిపడ్డారు.డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తిచేసిన తర్వాత కూడా సర్టిఫికెట్లు రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఉన్నత విద్యా అవకాశాలు, ఉద్యోగాలు వచ్చినా సర్టిఫికెట్ల లేమితో జీవితాలు అంధకారంలోకి నెట్టబడుతున్నాయని తెలిపారు. ప్రభుత్వాలు మారుతున్నా విద్యావ్యవస్థలో మార్పు లేకపోవడం బాధాకరమన్నారు. విద్యావ్యవస్థను పటిష్టపరచాల్సిన ప్రభుత్వమే దానిని అంధకారంలోకి నెట్టి వేస్తోందని, అంతర్జాతీయ పాఠశాలలు, విశ్వవిద్యాలయాల పేరుతో కొత్త హామీలిచ్చి ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. ఒకవేళ పేద విద్యార్థులకు విద్య దూరం చేయడమే కాంగ్రెస్ ఉద్దేశమైతే, ఆ పార్టీ భరతం పడుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని రాజశేఖర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో–కన్వీనర్ మారం సందీప్, రాష్ట్ర కో–కన్వీనర్ ఓమేష్, విభాగ్ హాస్టల్ కన్వీనర్ రాసురి ప్రవీణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అజయ్, నగర కార్యదర్శి జంగపల్లి అరవింద్, నాయకులు అరవింద్ గణేష్, దినేష్, జశ్వంత్, దేవా, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణంలో వాహనదారులకు బిగ్ అలర్ట్



వేములవాడ.అక్టోబర్29(ఆకాంక్ష) : వేములవాడ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణను బలోపేతం చేయడానికి జిల్లా పోలీసులు ఆధునిక సాంకేతిక సదుపాయాలను అందుబాటులోకి తెచ్చారు. పట్టణంలో ట్రాఫిక్ ఉల్లంఘనలు, ర్యాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, నంబర్ ప్లేట్ లేకుండా తిరిగే వాహనాలను ఆటోమేటిక్‌గా గుర్తించేందుకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.బుధవారం వేములవాడ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ కెమెరా వ్యవస్థను జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అదనపు ఎస్పీ శేషాద్రి రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలోని కోరుట్ల బస్టాండ్, సాయిరక్ష చౌరస్తా, ఒల్డ్ బిడ్జి, తిప్పపూర్ బస్టాండ్ కరీంనగర్ మార్గం, సిరిసిల్ల మార్గం వంటి ఐదు కీలక ప్రాంతాల్లో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (%ూచీూ=%) కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ కెమెరాలు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహనాలను ఆటోమేటిక్‌గా స్కాన్ చేసి సంబంధిత యజమానులకు ఈ–చాలాన్‌లు జారీ చేస్తాయని వివరించారు. అదేవిధంగా చోరీ వాహనాలు, అనుమానాస్పద వాహనాలను గుర్తించడంలో, నేర పరిశోధనలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి డ్రైవ్ చేయరాదని, వేగ పరిమితులలోనే ప్రయాణించాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటులో ముందుకు వచ్చిన వేములవాడ %×వీూ% సభ్యులకు ఎస్పీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పట్టణంలోని వ్యాపారులు, ప్రజా ప్రతినిధులు, స్థానికులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐలు రామ్మోహన్, వెంకట్రాజం, ఎల్లగౌడ్, రాజు తదితర పోలీసులు పాల్గొన్నారు.

# సింగూర్ ప్రాజెక్టు గేట్ల ద్వారా వరద నీటి విడుదల.. ప్రజలకు హెచ్చరిక...!



మెదక్.అక్టోబర్ 29 (ఆకాంక్ష) : సింగూర్ ప్రాజెక్ట పరిధిలోని ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరుతోంది. తాజా సమాచారం ప్రకారం ప్రాజెక్టులోకి సుమారు 10,000 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరింది. దీనితో అధికారులు అప్రమత్తమయ్యారు.ఈ నేపథ్యంలో ఈరోజు మధ్యాహ్నం 1 గంటల సమయంలో ప్రాజెక్టు గేట్ల ద్వారా సుమారు 10,000 క్యూసెక్కుల వరద నీటిని దిగువకు విడుదల చేయనున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు.మంజీరా నది పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నది పరిసర ప్రాంతాలకు వెళ్లకూడదని సూచించారు.ప్రత్యేకంగా పశువులు, గొర్రెల కాపరులు, చేపల వేటకు వెళ్లే వారు నది లోపలికి దిగరాదని హెచ్చరించారు. వరద నీటి ఉద్ధృతి పెరిగే అవకాశం ఉన్నందున గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని, పిల్లలను నది తీరాలకు వెళ్లనివ్వరాదని విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టు అధికారుల పర్యవేక్షణలో గేట్ల ద్వారా నీటి విడుదల కొనసాగుతుందని, పరిస్థితిని నిరంతరం పరిశీలిస్తున్నట్లు తెలిపారు.




# మానేరు పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - జాగ్రత్తలు తప్పనిసరి - పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ హెచ్చరిక

ఓదెల.అక్టోబర్ 29(ఆకాంక్ష) : లోయర్ మానేరు డ్యాం నుండి వరద నీటిని దిగువకు విడుదల చేయనున్న నేపథ్యంలో ఓదెల మండల పరిధిలోని మానేరు నది పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు స్పిల్వే వరద గేట్లను ఎత్తి 4,000 క్యూసెక్కుల నీటిని కిందకు వదిలే చర్యలు చేపడుతున్నట్లు ఇరిగేషన్ శాఖ అధికారులు వెల్లడించారు. గత రెండు రోజులుగా ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మిడ్ మానేరు రిజర్వాయర్ నుండి పెద్ద ఎత్తున నీరు లోయర్ మానేరు డ్యాం వైపు చేరుతోంది. దీంతో ప్రాజెక్టు నీటి మట్టం పెరుగుతుండటంతో, భద్రతా చర్యలలో భాగంగా గేట్లు తెరవనున్నట్లు తెలిపారు. దీంతో ప్రాజెక్టు దిగువన ఉన్న ఓదెల మండలంలోని గుంపుల, ఇందుర్తి, బాయమ్మపల్లి, రూప్‌నారాయణపేట, పోత్కపల్లి, మడక, కనగర్తి, కేశవాపూర్, గుండ్లపల్లి వంటి గ్రామాల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని హెచ్చరించారు. ముఖ్యంగా మానేరు నది పరిసర ప్రాంతాల్లో వ్యవసాయ పనులు, పశువుల మేత, చేపల వేటల కోసం వెళ్ళే వారు నది దాటే ప్రయత్నం చేయరాదని సూచించారు.గుంపుల శ్రీరామభద్ర స్వామి దేవాలయ దర్శనార్థం వచ్చే భక్తులు కూడా మానేరు నది వద్దకు వెళ్లకూడదని పోలీసు అధికారులు విజ్ఞప్తి చేశారు. ఏవైనా ప్రమాదాలు చోటుచేసుకోకుండా ఉండేందుకు పోలీసు శాఖ చేపడుతున్న చర్యలకు ప్రజలు సహకరించాలని పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ పిలుపునిచ్చారు.

# కాట్నపల్లి శివారులో రైస్‌మిల్‌లో బాయిలర్ పేలుడు

## - ఇద్దరు కార్మికులకు గాయాలు

సుల్తానాబాద్. అక్టోబర్ 29(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల పరిధిలోని కాట్నపల్లి గ్రామ శివారులో బుధవారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక రైస్‌మిల్‌లో ఉన్న బాయిలర్ అకస్మాత్తుగా పేలిపోవడంతో ఇద్దరు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ఘటన జరిగిన వెంటనే యాజమాన్యం అప్రమత్తమై గాయపడిన కార్మికులను హుటాహుటిన కరీంనగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించింది. వైద్యులు ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని తెలిపారు. బాయిలర్ పేలిన సమయంలో మిల్ పరిసర ప్రాంతమంతా భారీ శబ్దం వినిపించిందని, ఒక్కసారిగా మంటలు చెలరేగినట్లు తెలిపారు. ఈ ప్రమాదంలో రైస్‌మిల్‌లోని రెండు గోదాములు, మిషన్లు, వరి ధాన్యం, బియ్యం తదితర వస్తువులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్రాథమిక అంచనాల ప్రకారం దాదాపు రూ.2 కోట్ల మేర ఆస్తినష్టం జరిగినట్లు యాజమాన్యం పేర్కొంది.సమాచారం అందుకున్న సుల్తానాబాద్ పోలీసులు, రెవెన్యూ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు తెలుసుకునేందుకు దర్యాప్తు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనతో ప్రాంతంలో ఒకింత కలకలం రేగింది.

# డిసెంబర్ 31 వరకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు గడువు పొడిగింపు

## - జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి జే.రంగారెడ్డి

పెద్దపల్లి.అక్టోబర్29(ఆకాంక్ష) : 2025–26 విద్యా సంవత్సరంలో పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ ల దరఖాస్తు గడువు డిసెంబర్ 31 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి జే.రంగారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న అర్హులైన మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలల్లోని విద్యార్థిని, విద్యార్థులు అందరూ వారి అర్హతలను బట్టి ఉపకార వేతనాలను https:// telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ లో డిసెంబర్ 31 , 2025 లోపు ఫ్రెష్, రెన్యువల్ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా ఆయా కళాశాల ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి జే.రంగారెడ్డి ఆ ప్రకటనలో కోరారు.

# గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలి

**- అనుమతి లేకుండా ఇంటి నిర్మాణాలు చేపట్టిన వారి పై కఠిన చర్యలు...**

**- నవంబర్ 1 నుంచి నవంబర్ 7 వరకు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్..**

**- పంచాయతీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**





పెద్దపల్లి, అక్టోబర్-29(ఆకాంక్ష) : గ్రామాలను పరిశుభ్రంగా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ శాఖ పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామాల్లో అనుమతి లేకుండా ఎలాంటి నిర్మాణాలు చేయరాదని. అక్రమ నిర్మాణాల చేసిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, నవంబర్ 1నుంచి నవంబర్ 7 వరకు పెద్దపల్లి జిల్లాలోని ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చేపట్టాలని , గ్రామాలలో ప్లాస్టిక్ ఎక్కడ ఉండడానికి వీలు లేదని, చిన్న కవర్ కూడా ఉండవద్దని, ఆ రితీలో పారిశుధ్య పనులు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఖాళీ స్థలాలు ఎక్కడ చెత్త ఉండకుండా చూసుకోవాలని, ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణకు నిర్దిష్ట షెడ్యూలు ఫాలో కావాలని, ప్రజలు ఎవరు బయట చెత్త వేయడానికి వీలు లేదని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో ఉన్న పిచ్చి మొక్కలను, పోదలను పూర్తి స్థాయిలో తొలగించాలని , కాల్వల పక్కన ఉన్న చెత్త శుభ్రం చేయాలని, ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, పంచాయతీ భవనం, ప్రభుత్వ కార్యాలయాల పరిధిలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని, గ్రామాలలో అందుబాటులో ఉన్న ట్రాక్టర్లను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో స్పష్టమైన మార్పు కనిపించేలాగా పారిశుధ్య నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలలో పన్ను వసూలు చాలా తక్కువగా ఉందని , నవంబర్ 7 నాటికి కనీసం నిర్దేశించుకున్న లక్ష్యంలో 60% పన్ను వసూలు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా సేకరించడం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాలలో త్రాగునీటి సరఫరా వ్యవస్థను చెక్ చేసుకోవాలని ఎక్కడైనా చిన్న చిన్న ఇబ్బందులు ఏర్పడితే వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య , ఎంపిఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి సీఎం అవ్వడం తెలంగాణ విద్యార్థుల దౌర్భాగ్యం

**- బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు కొయ్యడ సతీష్ గౌడ్**





పెద్దపల్లిటౌన్. అక్టోబర్ 29 (ఆకాంక్ష): ఫీజు రీయింబర్స్మెంట్లు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్వి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని బిఆర్ఎస్వి నాయకులు ముట్టడించారు. అనంతరం జిల్లా కలెక్టర్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షుడు కొయ్యడ సతీష్ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థుల ఓట్లతో అధికారం దక్కించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు పేద విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను నిలిపివేసి విద్యా శాఖను పూర్తిగా నిర్వీర్యం చేశారని ఆరోపించారు. ముఖ్యమైన విద్యాశాఖను ఇప్పటికీ తన వద్ద ఉంచుకొని ఇంజినీరింగ్, డిగ్రీ, డిప్లమా విద్యార్థుల బకాయిలను సకాలంలో విడుదల చేయకపోవడం ద్వారా విద్యార్థులను కష్టాల్లోకి నెట్టారని విమర్శించారు. రేవంత్ రెడ్డి వెంటనే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా రీయింబర్స్మెంట్ ఇవ్వకపోవడం వల్ల అనేక కాలేజీలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని కొయ్యడ సతీష్ గౌడ్ తెలిపారు. దసరా, దీపావళి నాటికి రీయింబర్స్మెంట్లు ఇస్తామని వాగ్దానం చేసి విద్యార్థులను మోసం చేసిన రేవంత్ రెడ్డికి విద్యార్థులే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 10,000 కోట్లకు పైగా బకాయిలు ఉన్నప్పటికీ వాటిని విడుదల చేయకపోవడం విద్యార్థుల భవిష్యత్తు పై నీడవేస్తోందని ఆయన అన్నారు. వెంటనే రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ ముట్టడిలో మాజీ జెడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజ్కుమార్, నూనెటి కుమార్ యాదవ్, మ్యదగోని శ్రీకాంత్ గౌడ్, సిలివేరి లవన్ కుమార్, కర్ర దేవేందర్ రెడ్డి, మహమ్మద్ ఖాదర్, ఉప్పు శివకుమార్, బండి సురేష్, సాయి, ఆజాం, గడ్డం అజయ్, గడ్డం శ్యామ్, కుక్క మనోజ్, వినయ్, కుంభం రాజు, ధర్మల రవి, తాండ్ర అనిల్, కల్లేపల్లి సాగర్, శ్యామ్ తదితర నాయకులు పాల్గొన్నారు. ట్రినిటీ, మదర్ తెరిసా, గాయత్రి కాలేజీలకు చెందిన సుమారు 2,000 మంది విద్యార్థులు ఈ ఆందోళనలో పాల్గొని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# పెద్దపల్లి మున్సిపల్కు మహర్దశ...

**- పట్టణ అభివృద్ధికి రూ.62.23 కోట్లు మంజూరు - ప్రజల అండతో మరిన్ని నిధులు, మరింత అభివృద్ధి సాధిస్తాం - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



పెద్దపల్లిటౌన్, అక్టోబర్ 29 (ఆకాంక్ష): పెద్దపల్లి పట్టణ అభివృద్ధి దిశగా పెద్ద మైలురాయిగా నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం రూ. 62 కోట్లు 23 లక్షల రూపాయలను మంజూరు చేసింది. ఈ మేరకు జీవో నెంబర్ 732ను జారీ చేసినట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. బుధవారం ఆయన మీడియాకు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ (%ఖ×ణఖీ%) ద్వారా ఈ నిధులు విడుదలయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నిధులతో పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో ఎనిమిది ప్యాకేజీల ద్వారా వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. పట్టణ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పట్టణ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంగా వేగంగా విస్తరిస్తున్న పట్టణానికి అనుగుణంగా రోడ్లు, డ్రైనేజీలు, నీటి సదుపాయాలు, పార్కులు, లైటింగ్, సివిల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వంటి మౌలిక సదుపాయాలను పెంపొందించే చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రజలకు తక్షణ సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి, వాటిని దశలవారీగా అమలు చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. రానున్న రోజుల్లో పట్టణంలో మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు సమకూర్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సహకారం ఉంటే పెద్దపల్లి రాష్ట్రంలో ఆదర్శ మున్సిపాలిటీగా నిలుస్తుందని పేర్కొన్నారు. పెద్దపల్లి అభివృద్ధికి తక్షణ స్పందన చూపి నిధుల మంజూరుకు ఆమోదం తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ధ్యేయమని, రాబోయే రోజుల్లో పట్టణ ప్రజల అంచనాలకు అనుగుణంగా మరింత శ్రద్ధతో పని చేస్తామని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నారు.

# విద్యార్థులకు ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ఇంటర్న్షిప్ సర్టిఫికెట్ల ప్రదానం



పెద్దపల్లిటౌన్ అక్టోబర్29(ఆకాంక్ష) : పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి డిగ్రీ,పీజీ కళాశాలలో బుధవారం ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్టిఫికెట్ల వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. 45 రోజుల పాటు బ్యాంకింగ్ రంగంలో ప్రాయోగిక శిక్షణ పొందిన పది మంది విద్యార్థులు, విద్యార్థినులకు సర్టిఫికేట్లను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన ఐపిపిబి సీనియర్ మేనేజర్ రాజేష్, మేనేజర్ మోహన్ మాట్లాడుతూ గాయత్రి కళాశాల విద్యార్థులు బ్యాంకింగ్ సేవలు, డిజిటల్ లావాదేవీలు, ఫైనాన్షియల్ ఇంక్లూషన్, కస్టమర్ సర్వీస్ వంటి అంశాల్లో సమగ్ర అవగాహన పొందారని తెలిపారు. రూరల్ బ్యాంకింగ్ రంగంలో ఉన్న విస్తృత అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కళాశాల కరస్పాండెంట్ అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటువంటి ఇంటర్న్షిప్లు విద్యార్థుల భవిష్యత్తు కెరీర్కి బలమైన పునాదులుగా నిలుస్తాయని అన్నారు. విద్యార్థులు తమ అనుభవాలను పంచుకుంటూ ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ అధికారులకు, కళాశాల నిర్వాహకులకు మరియు అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా లో భారీ వర్షం

**- ఇంకా మొదలు కానీ వరి కోతలు**

**- భారీ వర్షాల దృష్ట్యా తెరుచుకొని ఐకెపి సెంటర్లు**

పెద్దపల్లిటౌన్. అక్టోబర్29(ఆకాంక్ష): మోంతా తుఫాను కారణంగా బుధవారం రోజున పెద్దపల్లి జిల్లాలో జిల్లా వ్యాప్తంగా ఒక మోస్తారు నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయనీ వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. జిల్లావ్యాప్తంగా బుధవారం 413.4 మిల్లీమీటర్ల వర్షం పడిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ వర్షాల దృష్ట్యా జిల్లాలో వరి కోతలు ప్రారంభం కాలేదని తెలిపారు. జిల్లా వ్యవసాయ శాఖ మార్కెటింగ్ అధికారి మాట్లాడుతూ రైతులకు చెందిన వ్యవసాయ మార్కెట్లో పత్తి, వడ్లు తడవకుండా టార్ ఫాలింగ్ లతో తగిన జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. జిల్లా సివిల్ సప్లై అధికారి శ్రీనాథ్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా వర్షాల కారణంగా ఐకెపి సెంటర్లు ఇంకా ప్రారంభించలేదని, వర్షాలు తగ్గిన తర్వాత ఐకెపి సెంటర్లు ప్రారంభిస్తామని తెలిపారు. జిల్లాలో వరి పంట నష్టాన్ని ఇంకా అంచనా వేయలేదని, గురువారం వరకు తుఫాను ఇలాగే కొనసాగితే వరి పంటకు జరిగిన నష్టాన్ని తెలుపుతామని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్ తెలిపారు.

# ఉప ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**- కలికోట సూరమ్మ రిజర్వాయర్ నిధుల మంజూరుకు సీఎం, డిప్యూటీ సీఎంలకు కృతజ్ఞతలు**



వేములవాడ, అక్టోబర్ 29 (ఆకాంక్ష): తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కలికోట సూరమ్మ రిజర్వాయర్ కుడి, ఎడమ కాలువల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ కోసం రూ. 35 కోట్లు 50 లక్షల నిధులు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... వేములవాడ ప్రాంత ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. భూ సేకరణకు ప్రభుత్వం చేసిన ఆర్థిక సహాయం రైతులకు ఊరట కలిగించిందని" అన్నారు. తదుపరి వేములవాడ రాజన్న ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి, విస్తరణ పనుల ప్రగతిని కూడా ఉప ముఖ్యమంత్రికి ఆది శ్రీనివాస్ వివరించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో రహదారి విస్తరణ, పార్కింగ్ సౌకర్యాలు, యాత్రికుల సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోంది. ముఖ్యంగా వేములవాడ వంటి పుణ్యక్షేత్రాల అభివృద్ధికి అవసరమైన నిధులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంజూరు చేస్తాం అని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో వేములవాడ అభివృద్ధి ప్రాజెక్టులపై చర్చ జరిగింది. త్వరలోనే ప్రాజెక్టు పురోగతిని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు ఉప ముఖ్యమంత్రి వేములవాడ పర్యటనకు వస్తారని సమాచారం.

# రేపు కాలేజీల బంద్: ఎస్ఎఫ్ఐ

హైదరాబాద్. అక్టోబర్ 29(ఆకాంక్ష) : తెలంగాణ : ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. గురువారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్నత, ప్రొఫెషనల్ విద్యా సంస్థలు, యూనివర్సిటీల బంద్ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. దీంతో పలు కాలేజీలు రేపు సెలవు ప్రకటించినట్లు సమాచారం. మరోవైపు రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో రేపు సిద్దిపేట, కరీంనగర్, యాదాద్రి భువనగిరి, వరంగల్, హనుమకొండ, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లోని స్కూళ్లకు సెలవు ప్రకటించారు.

# ఏ జండా మోసినేమున్నది గర్వకారణం!?

## - రాజకీయ రణరంగంలో సమిధలవుతున్న నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు..!

## - వలసవాదులకు పదవులు, కంచుకోటలైన కార్యకర్తలకు విస్మరణ



భద్రాద్రికొత్తగూడెం.అక్టోబర్29(ఆకాంక్ష): భద్రాద్రి జిల్లా కొత్తగూడెం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అంతర్గత వాతావరణం వేడెక్కుతోంది. దశాబ్దాలుగా పార్టీకి కంచుకోటలుగా నిలిచిన సీనియర్ కార్యకర్తలు ఇప్పుడు తీవ్ర ఆవేదనలో మునిగిపోయారు. "ఎ జండా మోసినేమున్నది గర్వకారణం!" అంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ, పార్టీకి పుట్టుకతోనే సేవ చేసిన వారిని విస్మరిస్తున్న పరిస్థితులపై తీవ్రంగా స్పందించారు.విద్యార్థి దశ నుంచే ఎన్ఎస్ యూఐ, యూత్ కాంగ్రెస్ లో చురుకుగా పనిచేసిన సీనియర్ కాంగ్రెసువాదులు ప్రస్తుతం పూర్తిగా పక్కన పడుతున్నారని వారు వాపోతున్నారు. బీఆర్ఎస్ పాలనలో పార్టీ కోసం తలమానికాలా పోరాడాం. వేధింపులు, బెదిరింపులు ఎదుర్కొన్నాం. కానీ ఇప్పుడు మన సొంత ప్రభుత్వం వచ్చినా మనకే న్యాయం జరగడం లేదు," అని స్థానిక కాంగ్రెసువాదులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో బిఆర్ఎస్‌లో ఉన్న నాయకులు ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరి పెద్ద పీటలు వేయించుకుంటున్నారని, పదవులు, అధికార అవకాశాలు వారికే కట్టబెట్టడం జరుగుతోందని వారు ఆరోపిస్తున్నారు. "మన కష్టంతో పార్టీ బలోపేతమైందే గానీ, లాభాలు మాత్రం వలస వచ్చిన వారే పొందుతున్నారని కార్యకర్తలు అసహనం వ్యక్తం చేశారు.అధికారులతో సన్నిహితంగా ఉండే వీరికి ఇప్పుడు అన్ని తలుపులు తెరుచుకుంటున్నాయి. కానీ నిజమైన కాంగ్రెస్ వాదులు మాత్రం అధికారుల చేత చిన్నచూపుకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది వలస వాదులకు పెద్దల అండదండల వల్లే సాధ్యమవుతోందని కొంతమంది సీనియర్ కార్యకర్తలు వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి పార్టీ పాత సైనికులకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరినప్పటికీ, ఇప్పటికీ ఆ విన్నపాలు విన్నట్లు లేవని వారు వాపోతున్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ వ్యతిరేకంగా పని చేసిన బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడు మన పార్టీలో పెద్దలుగా మారడం వ్యథాకరం" అని సీనియర్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా తెలుగుదేశం పార్టీ నుండి వచ్చినవారే కావడంతో, ఆయనతో పాటు వచ్చిన వర్గం ఆధిపత్యం చూపుతుండడమే కారణమని స్థానిక నాయకులు వ్యాఖ్యానించారు. "సీఎం సన్నిహితులు మాత్రమే పదవులు పొందుతున్నారు. నేలస్థాయిలో కష్టపడిన మనలాంటి కార్యకర్తలు మాత్రం కనీస గుర్తింపుకూ నోచుకోవడం లేదని వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.మాకు న్యాయం జరగకపోతే, రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేయక తప్పదు," అని స్థానిక కాంగ్రెస్ కార్యకర్త పుల్లూరి కుమార్ హెచ్చరించారు. దశాబ్దకాలంగా పార్టీ అధికారంలో లేకున్నా కూడా కాంగ్రెస్ బలోపేతానికి అహర్నిశలు శ్రమించిన తమ వంటి సీనియర్ కార్యకర్తలకు ఇప్పుడు జరిగిన అన్యాయం సహించబోమని స్పష్టం చేశారు.వలసవాదుల పెత్తనం, నిజమైన కార్యకర్తల నిర్లక్ష్యం పార్టీ భవిష్యత్తుకు ముప్పుగా మారుతుందని హెచ్చరిస్తూ, పార్టీ అధినాయకత్వం వెంటనే జోక్యం చేసుకుని కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్తలకు గౌరవం, ప్రాధాన్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు.

# కాట్నపల్లి రైస్‌మిల్లులో జరిగిన పేలుడు ఘటనపై ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆరా...

## - బాధితులకు తక్షణ సహాయం అందించాలని అధికారులకు ఆదేశాలు



పెద్దపల్లిటౌన్.అక్టోబర్29(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలోని రైస్ మిల్లులో జరిగిన భారీ పేలుడు ఘటనపై పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఘటన విషయం తెలిసిన వెంటనే ఎంపీ స్పందించి, సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు.స్థానిక ఎసిపి కృష్ణతో టెలిఫోన్ ద్వారా మాట్లాడిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రమాదానికి గల కారణాలు, మిల్లులో ఉన్న కార్మికుల ప్రస్తుత పరిస్థితి, ఎవరైనా గాయపడ్డారా లేదా ప్రాణనష్టం సంభవించిందా వంటి వివరాలను సేకరించారు.అలాగే ఈ ఘటనలో బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం నుండి తక్షణ సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపి, నిర్లక్ష్యం కారణమై ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీ గారు సూచించారు.ఈ ఘటనపై గాఢమైన విచారం వ్యక్తం చేసిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ గారు, గాయపడిన వారికి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రజల ప్రాణ భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా మిల్లులలో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని అధికారులకు సూచించారు.

# కోటి 15 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త!

న్యూఢిల్లీ, అక్టోబర్ 29 (ఆకాంక్ష న్యూస్): కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోడీ సర్కారు శుభవార్త చెప్పింది.కోటి పదిహేను లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారు ల జీతాలు, పింఛన్లు పెంచేందుకు వీలుగా 8వ వేతన కమిషన్‌కు కేంద్ర కేబినెట్ మంగళవారం ఆమోదం తెలిపింది. సుప్రీం కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రంజన దేశాయ్ ఈ పే కమిషన్‌కు ఛైర్‌పర్సన్‌గా వ్యవహరించనున్నారు. ప్రస్తుత 7వ వేతన సవరణ సంఘం కాలపరిమితి 2026 తో ముగుస్తుంది. ఈ నేపథ్యంలో ఆ తర్వాత కొత్త వేతన సవరణ అమలు చేయడానికి వీలుగా 8 వ పే కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నట్టు ఈ ఏడాది జనవరిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై పలువురు కేంద్ర మంత్రులు,మంత్రిత్వ విభాగాల సిబ్బంది తో విస్తృత స్థాయిలో సంప్రదింపులు జరిపింది. అనంతరం కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్‌లో ఛైర్‌పర్సన్, ఇద్దరు సభ్యులు ఉండనున్నారు. ఈ సంఘం 18 నెలల్లో సిఫార్సులు ఇవ్వనుందని కేంద్రం ఓ ప్రకటనలో వెల్లడించింది.

# బాబా వేషంలో సర్కారీ టీచర్..!

## - కురవి మండలం రాజోల్ హైస్కూల్‌లో విచిత్ర ఘటన...

## - తల్లి తండ్రులు, ప్రజల్లో ఆందోళన...

## - విద్యా శాఖను కలవరపెడుతున్న వేషధారణ..!



మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 29(ఆకాంక్ష) : జిల్లాలో ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు బాబా వేషంలో" విధులకు హాజరవుతూ విద్యార్థులలో భయం, అయోమయం కలిగిస్తున్న సంఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. కురవి మండలం రాజోల్ గ్రామ ప్రభుత్వ హైస్కూల్‌లో విధులు నిర్వహిస్తున్న ఓ సర్కారీ టీచర్ ప్రతిరోజూ చండి మాలలు, విభూతి, కాషాయ వస్త్రాలు, పొడవు గడ్డం, కమండలం, జటాజూటాలతో "సిద్ధ బాబా" రూపంలో తరగతులకు హాజరవుతుండటం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో భయాందోళనలకు కారణమవుతోంది.తల్లిదండ్రుల వివరాల ప్రకారం, కొందరు విద్యార్థులు భయంతో స్కూల్‌కు వెళ్లడం మానేశారని, కొందరు అయితే ఆ ఉపాధ్యాయుడి ప్రవర్తనను అర్థం చేసుకోలేక చదువుపై దృష్టి కోల్పోతున్నారని చెబుతున్నారు. "మా పిల్లలు స్కూల్‌కి వెళ్ళడానికి భయపడుతున్నారు. బాబా లా వస్తూ మాట్లాడే ఆ టీచర్ వల్ల వాళ్లకు మానసిక ఒత్తిడి వస్తోంది" అని ఒక తల్లిదండ్రి ఆవేదన వ్యక్తం చేశారు.సమాచారం ప్రకారం, ఆ ఉపాధ్యాయుడు కురవి మండలం గుండ్రాతిమడుగు స్టేషన్ గ్రామానికి చెందిన వ్యక్తి. అక్కడే ఆయన "కామాఖ్య దేవి శక్తి పీఠం" పేరుతో ఆలయం నిర్మించి, "దేశంలో రెండవ కామాఖ్య శక్తి పీఠం" అంటూ ప్రచారం చేస్తూ తాను "శ్రీ శ్రీ సిద్ధయోగి శివశక్తీ ప్రతాప్‌నాథ్ స్వామీజీ అని పిలిపించుకుంటున్నాడట. రాజకీయ విజయం, ఆరోగ్యం, వివాహం, సంతానం వంటి సమస్యలకు తాంత్రిక పరిష్కారం చూపుతానంటూ మొబైల్ నంబర్‌తో కూడిన పోస్టర్లు కూడా గ్రామాల్లో కనిపిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

**చట్టపరంగా తప్పేనా..?**

విద్యా శాఖ సర్వీస్ రూల్స్ ప్రకారం ప్రభుత్వ ఉపాధ్యాయులు తటస్థత, మత నిరపేక్షత పాటించాలి. గవర్నమెంట్ సర్వెంట్స్ కండక్ట్ రూల్స్ %-% 1964" ప్రకారం ఉద్యోగులు విధుల సమయంలో మత ప్రచారం చేయరాదు. విద్యార్థుల మత, మనోభావాలపై ప్రభావం చూపే చర్యలు చట్టవిరుద్ధమని ఆ నియమావళి స్పష్టం చేస్తోంది. పాఠశాల ప్రాంగణంలో తాంత్రిక లేదా ఆధ్యాత్మిక ప్రదర్శనలు నిషేధం కిందికి వస్తాయని అధికారులు గుర్తు చేస్తున్నారు.

**తల్లిదండ్రుల విజ్ఞప్తి...**

"మా పిల్లలు మానసికంగా ప్రభావితమవుతున్నారు. ఇలాంటి వేషధారణతో స్కూల్‌కు వచ్చే టీచర్‌ను విధులనుండి తప్పించాలి" అని తల్లిదండ్రులు జిల్లా విద్యాధికారికి ఫిర్యాదు చేశారు. విద్యార్థుల పట్ల బాధ్యతారహితంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

**అధికారుల స్పందన...**

ఈ ఘటనపై జిల్లా విద్యా శాఖ అప్రమత్తమైంది. సంబంధిత మండల విద్యా అధికారి (ఎంఈఓ) నుండి తక్షణ నివేదిక కోరినట్లు సమాచారం. జిల్లా కలెక్టర్, జిల్లా పోలీసు అధికారులు కూడా ఈ వ్యవహారంపై దృష్టి సారించారు.విద్యార్థుల మనసులపై ప్రతికూల ప్రభావం కలిగించే ఏ ప్రవర్తననైనా మేము సహించము. విచారణ అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని ఒక ఉన్నతాధికారి తెలిపారు.

# కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి అధికంగా కేంద్ర నిధులు - బండి సంజయ్

## - 15వేల మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్లు అంగన్వాడీ టీచర్లకు ఉచిత ట్యాబ్లు - కేంద్ర నిధులను వేరే పనులకు మళ్లిస్తే చర్యలు




కరీంనగర్, అక్టోబర్ 29 (ఆకాంక్ష): కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం విస్తృతంగా నిధులు కేటాయించిందని, ఆ నిధులను పారదర్శకంగా వినియోగించి అభివృద్ధిని సాధించడం తమ ప్రధాన లక్ష్యమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, దిశ కమిటీ చైర్మన్ బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో బుధవారం కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అభివృద్ధి సమన్వయ కమిటీ (దిశ) సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ అభివృద్ధి పనులు రాజకీయాలకు అతీతంగా కొనసాగాలని, ప్రజలందరికీ సమానంగా ప్రయోజనం చేకూరేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని అభివృద్ధి పనులకు ఇప్పటివరకు ?851 కోట్లు ఎంపీ నిధుల రూపంలో కేటాయించామని వెల్లడించారు. హుజురాబాద్, హుస్నాబాద్, జమ్మికుంట, సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆధునిక పరికరాలను ఏర్పాటు చేయిస్తున్నామని, వైద్యుల నియామకానికి తగిన చర్యలు చేపడతామని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల కొరత లేకుండా నిధులు సమకూరుస్తామని, వచ్చే నాలుగేళ్లకు సరిపడా మందుల ఇండెంట్ సమర్పిస్తే కేంద్రం నిధులు అందజేస్తుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల కోసం 15 వేల సైకిళ్లు ఉచితంగా పంపిణీ చేశామని, మరో 5 వేల సైకిళ్లు ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఈ పథకం ద్వారా పాఠశాలల్లో డ్రాప్‌ఔట్ రేటు గణనీయంగా తగ్గిందని తెలిపారు. అంగన్వాడీ టీచర్లకు రోజువారీ నివేదికలు సమర్పించేందుకు ఉచిత ట్యాబ్లు అందజేస్తామని ప్రకటించారు.ప్రభుత్వ నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్లిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులను హెచ్చరించారు. పీఎం శ్రీ పథకం, సేతు బంధన్ పథకం, ఆయుష్మాన్ భారత్ వంటి కేంద్ర పథకాలు సమర్థవంతంగా అమలవ్వాలని సూచించారు. కరీంనగర్ ఆర్ఓబీ, గన్నేరువరం బ్రిడ్జి వంటి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. సోలార్ విద్యుత్ వినియోగం పెంపుదలకు కేంద్రం ప్రవేశపెట్టిన పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య మాట్లాడుతూ పాఠశాలల్లో మరుగుదొడ్లు, విద్యుత్, నీటి వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. కస్తూరిబా పాఠశాలల్లో సిబ్బందికి వేతనాలు పెంచి, మోడల్ స్కూల్ సిబ్బందికి ప్రతినెలా వేతనాలు క్రమం తప్పకుండా చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. మధ్యలో చదువు మానేసిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి తిరిగి పాఠశాలల్లో చేర్పించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాల్లో అనేక నిధులు వెచ్చించి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. ప్రజల్లో ఈ పథకాలపై విస్తృత అవగాహన కల్పించే బాధ్యత అధికారులదేనని అన్నారు.సమావేశంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, సిరిసిల్ల ఇన్‌చార్జ్ కలెక్టర్ గరీమా అగర్వాల్, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.ప్రజల కోసం కేంద్ర నిధులు తెప్పించడమే కాదు, వాటిని సక్రమంగా వినియోగించి అభివృద్ధిని సాధించడం మా కర్తవ్యం. పార్టీ, రాజకీయ భేదాలు పక్కనబెట్టి కరీంనగర్ అభివృద్ధికి అందరం కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# తుఫాన్ ప్రభావంతో రైతుల నష్టపోకుండా చూడాలి : కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ జిల్లా, అక్టోబర్ 29(ఆకాంక్ష న్యూస్): వాతావరణ శాఖ జిల్లాకి ఆరెంజ్ అలర్ట్ చేసిన నేపథ్యంలో...క్షేత్రస్థాయిలో అధికారుల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ వ్యవసాయ మార్కెటింగ్ రెవెన్యూ డిఆర్డిఓ సంబంధిత శాఖల అధికారులను బుధవారం ఉదయం టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరి ధాన్యం నిలువలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు.టార్పాలిన్లు అందించి రైతుల ధాన్యాల్ని తడవకుండా చూడాలని కోరారు

# శ్రీపాద ఎల్లంపల్లి కాలువ భూములపై అక్రమ సాగు..

## -ఐదుగురిపై కేసు నమోదు

## - పరిహారం పొందిన భూములనే తిరిగి ఆక్రమణ.

## - తహసీల్దార్ ఫిర్యాదుతో చందుర్తి పోలీసులు చర్యలు

రాజన్న సిరిసిల్ల.అక్టోబర్29(ఆకాంక్ష) : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని చందుర్తి మండలం పరిధిలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ప్రధాన కాలువ కింద సేకరించిన ప్రభుత్వ భూములపై తిరిగి అక్రమ సాగు చేస్తున్న ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయం పై చందుర్తి ఎస్సై జె.రమేష్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.వివరాల ప్రకారం, చందుర్తి మండలం మల్యాల గ్రామ శివారులో సర్వే నంబర్లు 43, 53, 54, 84, 86 లలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు (ఎస్ఈపీ) ప్రధాన కాలువ నిర్మాణం కోసం ప్రభుత్వం భూములను సేకరించింది. ఆ భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నియమానుసారం పూర్తి పరిహారం చెల్లించింది. అయితే పరిహారం పొందినప్పటికీ ఆభూములను తిరిగి అక్రమంగా సాగు చేస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది.ఇందులో మల్యాల గ్రామానికి చెందిన మోత్కుపల్లి తిరుపతి, మోత్కుపల్లి గంగాధర్, దుర్గ కొమురయ్య, బుర్కా ఎల్లయ్య మరియు పోతరాజు రాజేందర్ అనే ఐదుగురు వ్యక్తులు కాలువ భూములను తిరిగి ఆక్రమించి పంటలు సాగు చేస్తున్నట్లు అధికారుల తనిఖీల్లో బయటపడింది.

**తహసీల్దార్ ఫిర్యాదుతో కేసు నమోదు...**

ఈ ఘటనపై చందుర్తి మండల తహసీల్దార్ అధికారులు పలుమార్లు హెచ్చరించినప్పటికీ, సంబంధిత వ్యక్తులు ఆక్రమణ కొనసాగించడంతో ప్రభుత్వానికి నష్టం కలిగిందని తహసీల్దార్ ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదు ఆధారంగా చందుర్తి ఎస్సై జె.రమేష్ ఐదుగురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్సై జె.రమేష్ మాట్లాడుతూ... ప్రభుత్వం పరిహారం చెల్లించి సేకరించిన భూములను తిరిగి ఆక్రమించడం చట్టవిరుద్ధం. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. కాలువ నిర్మాణం, ప్రజాప్రయోజనాల ప్రాజెక్టులకు భంగం కలిగించే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించం అని హెచ్చరించారు.అధికారుల చర్యలతో మల్యాల గ్రామ పరిసరాల్లో కలకలం రేగింది. ప్రజా ప్రయోజన ప్రాజెక్టుల భూములపై ఇలాంటి అక్రమాలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కూడా కోరుతున్నారు.

# మానవ హక్కులు, అవినీతి నిరోధక సంఘంలో రాష్ట్ర, జిల్లా స్థాయి కొత్త నియామకాలు

హైద్రాబాద్, అక్టోబర్ 29 (ఆకాంక్ష న్యూస్): దేశవ్యాప్తంగా మానవ హక్కుల పరిరక్షణ, అవినీతి నిర్మూలన కోసం కృషి చేస్తున్న బి అండ్ జి హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ కరప్షన్ అసోసియేషన్ సంస్థలో కొత్తగా రాష్ట్ర, జిల్లా స్థాయిలో పలువురు ప్రతినిధులను నియమించారు. సంస్థ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు బయ్యపునేని వెంకటేశ్వర్లు, జాతీయ వైస్ చైర్మన్ రావులపల్లి తిరుపతయ్య, జాతీయ ప్రధాన కార్యదర్శి పొదిలి పవన్‌కుమార్ లు సంయుక్తంగా ఈ నియామకాలను ప్రకటించారు.





**తెలంగాణ రాష్ట్రం నుంచి నియామకాలు..**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా విభాగం చైర్మన్‌గా కె. హరిప్రియ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శిగా శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా వై.వి. రెడ్డి (ఏనుగు వీరాంజనేయ రెడ్డి), వరంగల్ జిల్లా చైర్మన్‌గా శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రటరీగా అనిల్ కాందారి, మహబూబాబాద్ జిల్లా నుండి దక్షిణ భారతదేశ జనరల్ సెక్రటరీగా మద్దిరాల వీరస్వామిలు నియామకమయ్యారు.

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి నియామకాలు..**

గుంటూరు మండల చైర్మన్‌గా నల్లమోతు సూర్య తేజ, గుంటూరు జిల్లా న్యాయ విభాగం చైర్మన్‌గా నాగరాజు, గుంటూరు జిల్లా మహిళా న్యాయ విభాగం చైర్మన్‌గా సుప్రియ, గుంటూరు జిల్లా చైర్మన్‌గా నల్లమోతు రవికుమార్ గుంటూరు జిల్లా ఆరోగ్య విభాగం చైర్మన్‌గా కోటేశ్వరరావు, గురజాల మండల చైర్మన్‌గా బిలాల్ ఆశిక్, కృష్ణా జిల్లా వైస్ చైర్మన్‌గా తుమ్మల రాజేష్, బాపట్ల జిల్లా వైస్ చైర్మన్‌గా సుందర్‌రావు, బాపట్ల జిల్లా చైర్మన్‌గా సోలమన్‌రాజు, ఏలూరు జిల్లా చైర్మన్‌గా కొండా రమేష్, తూర్పు గోదావరి జిల్లా చైర్మన్‌గా టి. వెంకన్న బాబు, ఎన్టీఆర్ జిల్లా చైర్మన్‌గా వీసం శ్రీనివాసరావు, ఎఎస్ఆర్ జిల్లాలో మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా భవానీ, రాష్ట్ర మహిళా విభాగం చైర్మన్‌గా కృష్ణకుమారి నియామకమయ్యారు. ఈ సందర్భంగా సంస్థ జాతీయ అధ్యక్షులు బయ్యపునేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ం సంస్థ ప్రధాన లక్ష్యం మానవ హక్కుల పరిరక్షణతో పాటు అవినీతి నిర్మూలన. ప్రజలకు న్యాయం అందేలా ప్రతి నియమిత ప్రతినిధి కట్టుబడి పని చేయాలి అన్నారు. నియమితులకు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్నా, సంస్థను ఫోన్ నంబర్: 9963957831 ద్వారా సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. మానవ హక్కుల కోసం %-% అవినీతి నిర్మూలన కోసం బి అండ్ జి సంస్థ అంకితభావంతో కృషి చేస్తుంది.

# సంచార వృత్తుల వారికి అండగా ఎస్సై పవన్ కుమార్ గౌడ్

## - వరద నీటిలో మునిగిన బుడగ జంగాల సంచార వృత్తుల వారి గుడారాలు

## - ఆదుకోవాలని సిపిఐ ఎల్ఎం లిబరేషన్ అధికారులకు విన్నపం

## - స్పందించిన పోలీసు వారు..బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలింపు





జనగామ జిల్లా/ పాలకుర్తి అక్టోబర్, 29 (ఆకాంక్ష న్యూస్) భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాలకుర్తి మండల కేంద్రంలోని బిసి హాస్టల్ వెనకాల నివాసము ఉన్నటువంటి సంచార వృత్తుల గుడారాలు పూర్తిగా వర్షపు నీరుతో మునిగిపోయాయి.రోజువారి పని చేస్తేనే పూట గడిచే దయనీయ పరిస్థితిలో ఉన్నటువంటి వారిని ఆదుకోవాలని సిపిఐఎల్ఎం లిబరేషన్ నాయకులు అధికారులకు విన్నవించగా విషయం తెలుసుకున్నటువంటి పాలకుర్తి ఎస్సై దూలం పవన్ కుమార్ గౌడ్ స్పందించి, వెంటనే వారు ఉన్నటువంటి ప్రాంతానికి చేరుకొని అక్కడి పరిస్థితిని పరిశీలించి ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపి వారిని పోలీసు సిబ్బంది సహకారంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఎస్సై మాట్లాడుతూ ప్రజలు భారీ వర్షాలు కురుస్తున్నందున బయటకు రాకూడదని అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే రావాలని వర్షాల కారణంగా ఏమైనా సమస్యలు ఉండే వారిని సంప్రదించాలని తెలిపారు. తాము ఇచ్చిన సమాచారం కు వెంటనే స్పందించి సంచార వృత్తుల వారికి ఏర్పాటు చేసినందుకు గాను ఎస్సై కు పోలీసు సిబ్బందికి సిపిఐ ఎంఎల్ లిబరేషన్ మండల కార్యదర్శి కొంకటి కళింగ రాజు, జీడి సోమయ్య జిల్లా కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ఆర్డీవో అత్యవసర సమావేశం






జనగామ జిల్లా/ పాలకుర్తి అక్టోబర్, 29(ఆకాంక్ష న్యూస్): మోంథా తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. పాలకుర్తి మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో ఆర్డీవో వెంకన్న అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. పాలకుర్తి మండల పరిధిలో గల చెరువులు, కుంటలను పరిశీలిస్తూ అదేవిధంగా డ్రైనేజీలను, నాలాలలో చెత్త చెదరలను శుభ్రం చేస్తూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ నాగేశ్వర చారి, ఎంపిడిఓ రాములు, ఆర్ ఐ రాకేష్ మరియు నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ కాలువలు లేక ఇండ్లలోకి చేరిన వర్షపు నీరు..

జనగామ జిల్లా /పాలకుర్తి అక్టోబర్, 29 (ఆకాంక్ష న్యూస్) :పాలకుర్తి మండల కేంద్రంలో తుఫాను ప్రభావంతో ఉదయం నుండి భారీ వర్షం కురిసింది. పోతన జూనియర్ కాలేజీ పరిసర ప్రాంతాలలో సైడు కాలువలు, డ్రైనేజీ కాలువలు లేక వర్షపు నీరు ఇండ్లలోకి చేరింది. వర్షపు నీరు రావడంతో ఇంట్లో ఉన్న సామాగ్రి, నిత్యవసర సరుకులు పూర్తిగా నీటిలో మునిగిపోయాయి. నాయకులు ఎలక్షన్లు వచ్చినప్పుడల్లా ఓట్ల కోసం డ్రైనేజీ కాలువలు కట్టిస్తామని హామీలు ఇవ్వడం, గెలిచిన తర్వాత ముఖం కూడా చూపించకుండా దాటవేస్తున్నారని ప్రజలు తమ గోడు వెళ్ళబుచ్చుకున్నారు. డ్రైనేజీ కోసం కాలువలు తీసి వారి సొంత రాజకీయాల కోసం మళ్లీ మూసివేసారని ఆ వీధి ప్రజలు చెబుతున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో వర్షపు నీటి ప్రభావంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నటువంటి ప్రజలను ప్రభుత్వం ఆదుకోవాలని అధికారులు తక్షణమే స్పందించి తగు సహాయక చర్యలు చేపట్టి బాధితులను ఆదుకోవాలని కోరుతున్నారు.





# ఆ 3 జిల్లాలకు అత్యంత భారీ వర్ష సూచన - రెడ్ అలర్ట్ జారీ



హైదరాబాద్, అక్టోబర్ 29(ఆకాంక్ష న్యూస్): రాష్ట్రంలో 16 జిల్లాలకు ఆకస్మిక వరదల ముప్పు. హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్ జిల్లాలకు అత్యంత భారీ వర్ష సూచన. హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాలకు భారీ వర్ష సూచన. రాజన్నసిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు భారీ వర్షసూచన. సిద్ధిపేట, యాదాద్రి, భూపాలపల్లి, సూర్యాపేట జిల్లాలకు భారీ వర్షసూచన. పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసిన వాతావరణశాఖ. ఆసిఫాబాద్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు భారీ వర్షసూచన. మెదక్, రంగారెడ్డి, నల్గొండ, ములుగు జిల్లాలకు భారీ వర్ష సూచన. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలకు భారీ వర్ష సూచన. పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసిన వాతావరణ శాఖ. హైదరాబాద్‌లో ఎడతెరపిలేకుండా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

# ప్రజలకు కలెక్టర్ వర్షాధార సూచన

ములుగు జిల్లా, అక్టోబర్ 29(ఆకాంక్ష న్యూస్): ములుగు జిల్లా ప్రజలందరికీ నమస్కరించి వస్తున్న తుఫాన్ అనే ది చాలా వృద్ధిక్తతో చాలా డేంజరస్ గా మారుతుంది కాబట్టి అందరూ ఇంటి నుండి బయటకు రావద్దు ఇంట్లోనే ఉండండి పంచాయతీ డిపార్ట్మెంట్కు మరియు మున్సిపాలిటీ డిపార్ట్మెంట్ నుండిగానిఏవైనా సమాచారం ఇవ్వండి ఎవరైనా చెరువుల వెంబడి వాగులు వెంబడి ఫోటోలుతీయడం గాని దయచేసి చేయవద్దు గొర్రెలు మేపే వాళ్ళు జంతువులను మేపే వాళ్ళు వాగు దాటి వెళ్ళడానికి ప్రయత్నం చేయకూడదు గర్భిణీ స్త్రీలకు ఏమైనా ప్రాబ్లం ఉంటే ఆశ వర్కర్లకు తెలియజేసి దగ్గర్లో ఉన్న హాస్పిటల్ కి తీసుకు వెళ్ళమని చెప్పండి రేపు విద్యార్థులకు సెలవు ప్రకటించడం జరిగినది కావున అందరూ జాగ్రత్తగా ఇంటిలోనే ఉండాలని కలెక్టర్ దివాకర టిఎస్ చెప్పారు.



# ఆరోగ్యం

## జిమ్ వద్దు, కఠిన ఆహారం వద్దు..డుబ్రో డైట్‌తో కొద్ది రోజుల్లోనే బరువు తగ్గండి!



ప్రస్తుతం చాలామందిని వేధిస్తున్న పెద్ద సమస్య అధిక బరువు. దీంతో బరువు తగ్గేందుకు చాలామంది రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. ఫుడ్ తినడం తగ్గించడం, జిమ్ లో గంటల సేపు గడపడం, వాకింగ్ ఇలాంటి అనేక రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే ఎన్ని ప్రయత్నాలు చేసినా కొందరికి బరువు తగ్గడం కలగానే మిగిలిపోతుంది. అయితే మీకు కూడా ఇలాంటి అనుభవే ఎదురవుతుందా? జిమ్‌లో గంటల తరబడి కష్టపడినా, యోగా చేసినా, ప్రత్యేకమైన ఆహారాలు తీసుకున్నా ఆశించిన ఫలితం కనిపించలేదా? అయితే డుబ్రో డైట్ ఫాలో అవ్వండి. కొద్ది రోజుల్లోనే బరువు తగ్గిపోవడం గ్యారెంటీ.

డుబ్రో డైట్ అంటే ఏంటీ

అమెరికన్ నటి హీథర్ డుబ్రో, ఆమె భర్త ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ టెర్రీ డుబ్రో 'డుబ్రో డైట్'అనే ప్రత్యేకమైన ఆహారాన్ని తీసుకొచ్చారు. ఈ డైట్ తో బరువు తగ్గొచ్చని వాళ్లు చెబున్నారు. ఈ డైట్ ముఖ్య సూత్రం ఇంటర్మిటెంట్ పాస్టింగ్ అంటే ఒక నిర్దిష్ట టైం దాకా ఫుడ్ తినకుండా ఉండాలి. వారు చెప్పేదాని ప్రకారం ఈ డైట్ కేవలం బరువు తగ్గించడమే కాకుండా చర్మానికి సహజమైన మెరుపును అందిస్తుంది.

డుబ్రో డైట్ మూడు విభిన్న దశల్లో ఫస్ట్ స్టేజ్ - జంప్ స్టార్ట్ బరువు తగ్గించే ప్రయాణానికి ఇది తొలి అడుగు. ఈ దశలో ఆహార నియమాలు చాలా కఠినంగా ఉంటాయి. మీరు రోజుకు కేవలం రెండుసార్లు మాత్రమే భోజనం చేయాలి. మొదటిది 16 గంటల ఉపవాసం తర్వాత.. రెండవది మొదటి భోజనం తర్వాత 8 గంటలకు. ఈ సమయంలో మీ శరీరం ఎనర్జీ కోసం నిల్వ ఉంచిన కొవ్వును వినియోగించడం ప్రారంభిస్తుంది..తద్వారా మీరు చాలా త్వరగా బరువు తగ్గుతారు. అయితే ఈ దశలో చాలా మందికి తీవ్రమైన ఆకలి, నీరసం, చిరాకు వంటి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. కాబట్టి మీ శరీరాన్ని దీనికి మానసికంగా సిద్ధం చేసుకోవడం ముఖ్యం.

## తమిళనాడు స్పెషల్ దిండిగల్ చికెన్ బిర్యానీ






మనదేశంలో ముఖ్యంగా సౌతిండియాలో బిర్యానీకి ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఒక్కో ప్రాంతానిది ఒక్కో ప్రత్యేక రుచి, తయారీ విధానం. అలాగే తమిళనాడు రాష్ట్రంలోని దిండిగల్ పట్టణానికి చెందిన బిర్యానీ తన ప్రత్యేకమైన రుచితో చాలా ఫేమస్ అయ్యింది. దీనిని దిండిగల్ తలప్పకట్టి బిర్యానీ అని కూడా అంటారు. ఈ బిర్యానీ ఇతర బిర్యానీల కంటే భిన్నంగా ఉండటానికి కొన్ని ప్రత్యేక కారణాలు ఉన్నాయి. ఈ బిర్యానీ తయారీలో ప్రధానంగా ఉపయోగించేది సీరగా సంబా అనే చిన్న గింజలు కలిగిన సుగంధ భరితమైన బియ్యం రకం. ఈ బియ్యం దిండిగల్ ప్రాంతానికి ప్రత్యేకమైనది,దీని వలన బిర్యానీకి ఒక ప్రత్యేకమైన రుచి, ఆకృతి వస్తుంది. ఇతర దక్షిణ భారతీయ బిర్యానీల మాదిరి కాకుండా దిండిగల్ బిర్యానీలో కారం తక్కువగా ఉంటుంది. ఈ బిర్యానీని సాధారణంగా కుక్కర్ లో లేదా మట్టి కుండలో దమ్ పద్ధతిలో తయారుచేస్తారు. ఇది సుగంధ ద్రవ్యాలు, మాంసం రుచి బియ్యంలోకి పూర్తిగా ఇంకిపోయేలా చేస్తుంది. దిండిగల్ చికెన్ బిర్యానీని మీ ఇంట్లోనే తయారుచేసుకోడానికి కావాల్సిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

కావలసిన పదార్థాలు -చికెన్ - 500 గ్రాములు -సీరగా సంబా బియ్యం - 2 కప్పులు -చిన్న ఉల్లిపాయలు - 200 గ్రాములు -టొమాటోలు - 2 -పచ్చిమిర్చి - 3-4 -అల్లం వెల్లుల్లి పేస్ట్ - 2 టేబుల్ స్పూన్లు -పెరుగు - 1/2 కప్పు -నిమ్మరసం - 1 టేబుల్ స్పూన్ -కొత్తిమీర - 1/4 కప్పు -పుదీనా - 1/4 కప్పు -నూనె లేదా నెయ్యి - 4 టేబుల్ స్పూన్లు -ఉప్పు - రుచికి సరిపడా -నీరు - 4 కప్పులు -ధనియాలు - 2 టేబుల్ స్పూన్లు -జీలకర్ర - 1 టీ స్పూన్ -సోంపు - 1 టీ స్పూన్ -లవంగాలు - 4-5 -యాలకులు - 3-4 -దాల్చిన చెక్క - 1 చిన్న ముక్క -నల్ల మిరియాలు - 1/2 టీ స్పూన్ -కల్పాసి (రాతి పువ్వు) - 1 చిన్న ముక్క

తయారీ విధానం -ముందుగా సీరగా సంబా బియ్యంను శుభ్రంగా కడిగి కనీసం 30 నిమిషాలు నానబెట్టాలి. -తర్వాత స్టవ్ మీద ఒక పాన్ పెట్టి అందులో ధనియాలు, జీలకర్ర, సోంపు, లవంగాలు, యాలకులు, దాల్చిన చెక్క, నల్ల మిరియాలు, కల్పాసి వేసి దోరగా వేయించుకోవాలి. చల్లారిన తర్వాత మెత్తని పొడిగా చేసుకోవాలి. -ఒక గిన్నెలో చికెన్ ముక్కలు, అల్లం వెల్లుల్లి పేస్ట్, పెరుగు, నిమ్మరసం, తయారుచేసిన మసాలా పొడిలో సగం, కొద్దిగా ఉప్పు వేసి బాగా కలిపి కనీసం ఒక గంటసేపు నానబెట్టాలి. -తర్వాత ఒక మందపాటి అడుగు కలిగిన కుక్కర్ లేదా పాత్రలో నూనె లేదా నెయ్యి వేడి చేయాలి. అందులో సన్నగా తరిగిన చిన్న ఉల్లిపాయలు వేసి బంగారు రంగు వచ్చే వరకు వేయించాలి. తర్వాత పచ్చిమిర్చి వేసి కొద్దిగా వేయించాలి. ఆ తర్వాత సన్నగా తరిగిన టొమాటోలు వేసి మెత్తగా ఉడికించాక నానబెట్టిన చికెన్ ముక్కలు వేసి బాగా కలిపి 5-7 నిమిషాలు ఉడికించాలి. -ఇప్పుడు ఇందులో మిగిలిన మసాలా పొడి,కొత్తిమీర తరుగు, పుదీనా తరుగు, నానబెట్టిన బియ్యం నుండి నీరు వడగట్టి చికెన్ మిశ్రమంలో వేసి కలపాలి. రుచికి సరిపడా ఉప్పు,నాలుగు కప్పుల నీరు పోసి ఒకసారి బాగా కలపాలి. -కుక్కర్ అయితే మూత పెట్టి 2-3 విజిల్స్ వచ్చే వరకు ఉడికించాలి. పాత్ర అయితే మూత పెట్టి నీరు పూర్తిగా ఇంకిపోయే వరకు, బియ్యం మెత్తగా ఉడికే వరకు తక్కువ మంటపై ఉడికించాలి. -ఉడికిన తర్వాత వెంటనే మూత తీయకుండా 5-10 నిమిషాలు అలానే ఉంచాలి. -చివరగా కొత్తిమీరతో గార్నిష్ చేసి రైతాతో లేదా ఉల్లిపాయలతో సర్వ్ చేసుకోవమే. అంతే దిండిగల్ బిర్యానీ రెడీ.

## సమ్మర్ స్పెషల్ లడ్డు..



సమ్మర్ లో శరీరానికి చల్లదానాన్ని ఇచ్చే పదార్థాలు తినాలని డాక్టర్లు,నిపుణులు సూచిస్తుంటారు. ఈ క్రమంలో పుచ్చకాయలు, కొబ్బరినీళ్లు సహా శరీర వేడిని తగ్గించి ఒంటికి చలువచేసే అనేక రకాల ఆహారాలను తీసుకుంటుంటారు. అయితే సమ్మర్ లో ఇంట్లోనే ఈజీగా తయారుచేసుకునే ఓ లడ్డూ తింటే శరీర వేడి మొత్తం దిగిపోయి ఒంటికి చలువ చేస్తుంది. పిల్లలకు కూడా ఇది నచ్చుతుంది. బార్లీ,అవిసె గింజలతో ఈ లడ్డూ తయారుచేస్తారు. సమ్మర్ స్పెషల్ లడ్డూని ఇంట్లో తయారుచేసుకోడానికి కావాల్సిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

సమ్మర్ స్పెషల్ బార్లీ లడ్డూ తయారీకి కావాల్సిన పదార్థాలు -బార్లీ గింజలు -అవిసె గింజలు -నెయ్యి -బాదంపప్పు -జీడిపప్పు -పల్లీలు -ఏలకులు -బెల్లం

సమ్మర్ స్పెషల్ బార్లీ లడ్డూ తయారీ విధానం -ముందుగా స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 1 కప్పు బార్లీ గింజలు వేసి తక్కువ మంట మీద కలుపుతూ వేయించుకోవాలి. బ్రౌన్ కలర్ లోకి మారిన తర్వాత వాటిని పక్కనపెట్టి పూర్తిగా చల్లారనివ్వాలి. -తర్వాత స్టవ్ మీద పాన్ లో 1కప్పు పల్లీలు వేసి వేయించి వీటిని కూడా పక్కనపెట్టుకోండి. -తర్వాత స్టవ్ మీద పాన్ లో పావు కప్పు అవిసె గింజలు వేసి 2 నిమిషాలు వేయించుకోవాలి. వీటిని వేయించిన పల్లీలలో వేసి పూర్తిగా చల్లారనివ్వాలి. -ఇప్పుడు స్టవ్ మీద పాన్ లో 1 టేబుల్ స్పూన్ నెయ్యి వేడి చేసి ఇందులో 15-20 బాదంపప్పులను ముక్కలుగా కట్ చేసి వేసి వేయించుకోవాలి. బాదంపప్పు ముక్కలు సగం వరకు వేగాక ఇందులో 20 జీడిపప్పు ముక్కలు కూడా వేసి బాగా ఎర్రగా వేయించుకొని వీటిని ఓ గిన్నెలోకి తీసుకొని పక్కనపెట్టుకోండి.

-వేయించిన బార్లీ గింజలు పూర్తిగా చల్లారిన తర్వాత వాటిని మిక్సీ గిన్నెలో వేసి ఇందులోనే 4 ఏలకులు వేసి మధ్య మధ్యలో ఆపుకుంటూ వీలైనంత మెత్తగా గ్రైండ్ చేశాక ఇందులోనే వేయించిన పల్లీలు,అవిసె గింజలు కూడా వేసి మళ్లీ గ్రైండ్ చేసుకోవాలి. ఈ పొడిని ఓ గిన్నెలో లేదా పాన్ లో వేసి ఇందులోనే ముప్పావు కప్పు బెల్లం తరుము వేసి బాగా కలిపి ఈ పొడిని మళ్లీ గ్రైండ్ చేసుకోవాలి. -గ్రైండ్ చేసిన పొడిని ఓ గిన్నెలో వేసి ఇందులోనే వేయించిన జీడిపప్పు,బాదం ముక్కలు వేసి బాగా కలిసేలా కలుపుకోవాలి. తర్వాత పిండిలో కొంచెం కొంచెంగా నెయ్యి వేసుకుంటూ లడ్డూలా మీకు నచ్చిన సైజులో చేసుకోండి. అంతే సమ్మర్ స్పెషల్ బార్లీ లడ్డు రెడీ.

## గుజరాతీ స్పెషల్ దహీ కిచిడి..




గుజరాతీలు తరచుగా ఇంట్లో దహీ కిచిడీ చేసుకుంటుంటారు. ఇది చాలా రుచికరంగా ఉంటుంది. సులభంగా జీర్ణమయ్యే మరియు పోషకాలు సమృద్ధిగా ఉండే వంటకం. ఒక్కసారి టేస్ట్ చేస్తే మళ్లీ మళ్లీ అదేచేసుకొని తింటుంటారు. ఎన్ని నెలలు అయినా ఇదే మళ్లీ మళ్లీ చేసుకొని రోజూ తింటుంటారు. అయితే దీనిని తయారుచేయడం కూడా చాలా సింపుల్. బ్యాచిలర్స్ కూడా చాలా ఈజీగా దీనిని తయారుచేసుకోవచ్చు. ప్రత్యేకించి జ్వరం వచ్చినప్పుడు, కడుపు సరిగా లేనప్పుడు లేదా తేలికపాటి ఆహారం తీసుకోవాలనిపించినప్పుడు ఇది బెస్ట్ ఆప్షన్. గుజరాత్ స్పెషల్ దహీ కిచిడిని మీ ఇంట్లోనే ఈజీగా తయారుచేసుకోడానికి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి. దహీ కిచిడి తయారీ విధానం -బియ్యం -పెసరపప్పు -ఉప్పు -పెరుగు -పచ్చిమిర్చి -టమాటో -ఉల్లిపాయ -పసుపు -మిరియాలు -జీలకర్ర -కరివేపాకు -ఇంగువ -కొత్తిమీర -నెయ్యి -నిమ్మరసం -జీలకర్ర పొడి


దహీ కిచిడి తయారీ విధానం -ముందుగా 1 కప్పు బియ్యాన్ని గంట సేపు నానబెట్టాలి. 1 టేబుల్ స్పూన్ల పెసరపప్పుని 1 గంట సేపు నానబెట్టాలి. -తర్వాత స్టవ్ మీద కుక్కర్ పెట్టి అందులో నానబెట్టిన బియ్యం,నానబెట్టిన పెసర పప్పు,3 కప్పుల నీళ్లు, పావు టీస్పూన్ పసుపు, రుచికి సరిపడా ఉప్పు వేసి కుక్కర్ మూత పెట్టేసి 4-5 విజిల్స్ వచ్చేదాకా ఉడకనివ్వాలి. -తర్వాత స్టీమ్ అంతా పోయాక మూత తీసి ఉడికిన అన్నాన్ని మాష్ చేసి పక్కనపెట్టుకోండి. -ఇప్పుడు మరో గిన్నెలో ముప్పావుకప్పు పుల్లని పెరుగు, 3 పచ్చిమిర్చి పేస్ట్ వేసి బాగా కలపండి. -చిలికిన పెరుగులో ముప్పావు కప్పు నీళ్లు పోసి బాగా కలపండి. తర్వాత ఇందులో పూర్తిగా చల్లారిన కిచిడి వేసి బాగా కలుపుకొని పక్కనపెట్టుకోండి.

-తర్వాత తాళింపు కోసం స్టవ్ మీద బాండీ లేదా గిన్నె పెట్టి అందులో అర టేబుల్ స్పూన్ నెయ్యి వేడి చేసి అందులో అర టీస్పూన్ మిరియాలు వేసి అవి చిట్లినాక అరటీస్పూన్ జీలకర్ర వేసి చిట్లనిచ్చాక,కరివేపాకు,చిటికెడు ఇంగువ, ఒకటిన్న టేబుల్ స్పూన్ అల్లం తరుగు వేసి వేయించాలి. -వేగిన తాళింపును కిచిడీలో వేసి కలిపేయండి. అంతే గుజరాతీ స్పెషల్ దహీ కిచిడి రెడీ. దీనిమీద కొంచెం కొత్తిమీర తరుగు వేసి కలిపి పక్కనపెట్టుకోండి. -తర్వాత ఓ గిన్నెలో ఒక కప్పు సన్నని టమాటో తరుగు, అదే కప్పుతో సన్నని ఉల్లిపాయ తరుగు, కొద్దిగా నిమ్మరసం, పావు టీస్పూన్ జీలకర్ర పొడి వేసి, కొద్దిగా ఉప్పు, కొంచెం చక్కెర, కొంచెం కొత్తిమీర తరుగు వేసి కలుపుకోండి. దీనిని కిచిడితో కలిపి తింటుంటే ఆ మజానే వేరు.



## మెగా 158లో ప్రభాస్ బ్యూటీ.. ఒక్క పోస్ట్ తో క్లారిటీ!



టాలీవుడ్ సినీ ఇండస్ట్రీలో మెగాస్టార్ గా గుర్తింపు తెచ్చుకున్న చిరంజీవి ఏడు పదుల వయసులో కూడా వరుసగా చిత్రాలు ప్రకటిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు చివరిగా ‘వాల్తేరు వీరయ్య’ సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న చిరంజీవి.. ఆ తర్వాత వచ్చిన ‘భోళాశంకర్’ సినిమాతో డిజాస్టర్ ను చవిచూశారు. ఇక విశిష్ట మల్లిడి దర్శకత్వంలో ‘విశ్వంభర’ సినిమా షూటింగ్ అయితే పూర్తి చేశారు కానీ విడుదలకు మాత్రం నోచుకోలేదు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది సమ్మర్ స్పెషల్ గా రిలీజ్ చేయబోతున్నారు. ఇదిలా ఉండగా మరొక వైపు ఈ ఏడాది సంక్రాంతి బరిలో దిగి ‘సంక్రాంతికి వస్తున్నాం’ సినిమాతో బ్లాక్ బాస్టర్ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న అనిల్ రావిపూడి దర్శకత్వంలో ‘మన శంకర వరప్రసాద్ గారు’ అనే సినిమా చేస్తున్నారు చిరంజీవి. ఈ సినిమాలో నయనతార హీరోయిన్గా నటిస్తోంది. ఈ సినిమా వచ్చే యేడాది సంక్రాంతి సందర్భంగా విడుదల కాబోతోంది. ఇదిలా ఉండగా మరొకవైపు చిరంజీవి తన నెక్ట్స్ ప్రాజెక్ట్ అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. తనకు వాల్తేరు వీరయ్య సినిమాతో మంచి విజయాన్ని అందించిన డైరెక్టర్ బాబి కొల్లి దర్శకత్వంలో ‘మెగా 158’ అనే వర్కింగ్ టైటిల్ తో ఒక సినిమా అనౌన్స్ చేశారు. ఈ సినిమా ఈ ఏడాది డిసెంబర్లో షూటింగ్ జరుపుకోనుంది. ఇదిలా ఉండగా మరొక వైపు ఈ ఏడాది సంక్రాంతి బరిలో దిగి ‘సంక్రాంతికి వస్తున్నాం’ సినిమాతో బ్లాక్ బాస్టర్ విజయాన్ని తన ఖాతాలో వేసుకున్న అనిల్ రావిపూడి దర్శకత్వంలో ‘మన శంకర వరప్రసాద్ గారు’ అనే సినిమా చేస్తున్నారు చిరంజీవి. ఈ సినిమాలో నయనతార హీరోయిన్గా నటిస్తోంది. ఈ సినిమా వచ్చే యేడాది సంక్రాంతి సందర్భంగా విడుదల కాబోతోంది. ఇదిలా ఉండగా మరొకవైపు చిరంజీవి తన నెక్ట్స్ ప్రాజెక్ట్ అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. తనకు వాల్తేరు వీరయ్య సినిమాతో మంచి విజయాన్ని అందించిన డైరెక్టర్ బాబి కొల్లి దర్శకత్వంలో ‘మెగా 158’ అనే వర్కింగ్ టైటిల్ తో ఒక సినిమా అనౌన్స్ చేశారు. ఈ సినిమా ఈ ఏడాది డిసెంబర్లో షూటింగ్ జరుపుకోనుంది. ఇదిలా ఉండగా ఈ సినిమాలో ప్రభాస్ హీరోగా నటిస్తున్న కిది రాజాసాబ్ ‘ సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అవుతున్న మాళవిక మోహనన్ హీరోయిన్గా నటిస్తోంది అంటూ గత కొన్ని రోజులుగా వార్తలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ వార్తలు చాప కింద నీరులా వ్యాపిస్తున్న నేపథ్యంలో తాజాగా దీనిపై స్పందించింది మాళవిక మోహనన్. ఆమె తన ట్విట్టర్ అధికారిక ఖాతా ద్వారా.. “మెగాస్టార్ చిరంజీవి హీరోగా, బాబీ దర్శకత్వంలో రానున్న మెగా 158 సినిమాలో మాళవిక మోహనన్ నటిస్తోంది అంటూ సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. అయితే ఇవి నా వరకు చేరాయి. నిజానికి నా కెరియర్ లో ఒక్కసారైనా నేను చిరంజీవి లాంటి అగ్ర కథానాయకుడితో నటించాలని కోరుకుంటున్నాను. ఆ రోజు కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నాను. కానీ ఇప్పుడు ఈ ప్రాజెక్టులో నేను నటిస్తున్నట్లు వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం. నేను ఇందులో నటించడం లేదు” అంటూ ఆమె క్లారిటీ ఇచ్చారు. మొత్తానికైతే ఒక్క పోస్టుతో రూమర్స్ కి చెక్ పెట్టారు మాళవిక మోహనన్. ఈ ముద్దుగుమ్మ ప్రస్తుత సినిమాల విషయానికి వస్తే.. ప్రముఖ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో రెబల్ స్టార్ ప్రభాస్ తొలిసారి నటిస్తున్న హారర్ బ్యాక్ డ్రాప్ మూవీ ది రాజా సాబ్. ఇందులో నిధి అగర్వాల్ , రిద్ధి కుమార్ తో పాటు మాళవిక మోహనన్ కూడా స్క్రీన్ షేర్ చేసుకోబోతోంది. అంతేకాదు ఇదే ఆమె తొలి తెలుగు చిత్రం కూడా కావడం గమనార్హం.


# అందాల కంచె ఎత్తిన ముద్దుగుమ్మ



‘కంచె’ సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులను మెప్పించిన ముద్దుగుమ్మ ప్రగ్యా జైస్వాల్. టాలీవుడ్‌లో కంచె సినిమా కమర్షియల్‌గా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేక పోయినా కూడా నటీనటులకు మంచి పేరును తెచ్చి పెట్టింది. ముఖ్యంగా హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్‌కి కంచె సినిమా ల్యాండ్ మార్క్ సినిమాగా నిలిచింది అనడంలో సందేహం లేదు. కంచె సినిమా తర్వాత ప్రగ్యా జైస్వాల్ టాలీవుడ్‌తో పాటు అన్ని సౌత్ ఇండియన్ భాషల్లోనూ బిజీ అవుతుందని అంతా భావించారు. కానీ ప్రగ్య స్టార్‌గా నిలవలేక పోయింది. హీరోయిన్‌గా అడపా దడపా సినిమా ఆఫర్లు వస్తున్నప్పటికీ అవి పెద్దగా విజయాన్ని సొంతం చేసుకోవడం లేదు. దాంతో ఇప్పటికీ ఈమె ఆఫర్ల కోసం వెతుక్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే సోషల్ మీడియాలో అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా మాత్రం ఎప్పుడూ వార్తల్లో నిలుస్తూనే ఉంది. సోషల్ మీడియాలో ప్రగ్యా జైస్వాల్... ప్రగ్యా జైస్వాల్ ఈమధ్య కాలంలో సోషల్ మీడియాలో షేర్ చేసే ఫోటోల కారణంగా మళ్లీ ఇండస్ట్రీలో బిజీ అయ్యే అవకాశం ఉందని చాలా మంది కామెంట్స్ చేస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్‌లో దాదాపుగా మూడు మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న ప్రగ్యా జైస్వాల్ ఎప్పటిలాగే మరోసారి తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఆకట్టుకునే అందం తో పాటు, మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ మరోసారి ఈ ఫోటోలతో నిరూపితం అయింది. థైస్ అందాలను చూపిస్తున్న ఈ అమ్మడు క్లీ వేజ్ షో తో మతి పోగొట్టింది. విభిన్నమైన ఈ ఔట్ ఫిట్ లో ప్రగ్యా చూపు తిప్పుకోనివ్వడం లేదు అంటూ చాలా మంది కామెంట్ చేస్తున్నారు. ఈ స్థాయిలో అందంగా ఉన్న పాపం దక్కాల్సిన విజయాలు దక్కడం లేదు, పొందాల్సిన ఆఫర్లు పొందడం లేదు అంటూ చాలా మంది ప్రగ్యా పై సానుభూతి తెలియజేస్తున్నారు. ఎప్పటిలాగే ప్రగ్యా తన లుక్‌తో కట్టి పడేస్తూ ఉన్న ఈ ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఎంతో మంది స్టార్ హీరోయిన్స్ తో పోల్చితే ప్రగ్యా జైస్వాల్ చాలా అందంగా ఉంది, అయినా కూడా ఆమెకు రావాల్సిన ఆఫర్లు రావడం లేదు అనేది చాలా మంది విమర్శ. ప్రగ్యా హైట్ కాస్త ఎక్కువ కారణంగా ఆమెతో నటించేందుకు చాలా మంది హీరోలు ఆసక్తి చూపించరు అనేది కొందరి అభిప్రాయం. అయితే ఇండస్ట్రీలో రాణించాలంటే కేవలం అందం ఉంటే సరిపోదు అదృష్టం కూడా ఉండాలి అని ప్రగ్యా జైస్వాల్ ఉదంతం చెప్పకనే చెబుతోంది. తక్కువ సమయంలోనే ఎక్కువ సినిమాలు చేసే హీరోయిన్స్ ఇప్పుడు ఇండస్ట్రీలో ఎంతో మంది ఉన్నారు. వారితో పోల్చినా కచ్చితంగా ప్రగ్యా జైస్వాల్ అందం విషయంలో ముందు ఉంటుంది. కానీ అదృష్టం మాత్రం ఈ అమ్మడికి కలిసి రాలేదని అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రగ్యా జైస్వాల్ కంచె సినిమాకు ముందు తమిళ చిత్రం విరాట్టు తో ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. ఆ తమిళ సినిమా ప్రగ్యా జైస్వాల్‌కి పెద్దగా కలిసి రాలేదు. ఆ తర్వాత చేసిన సినిమా కూడా హిట్ కాలేదు. తెలుగులోనూ కంచె సినిమా ఈమెకు మొదటి సినిమా కాదు. తెలుగులో ఈమె మిర్చి లాంటి కుర్రాడు సినిమాలో నటించింది. ఆ సినిమాలో అభిజిత్ కు జోడీగా 2015 లో నటించింది. ఆ సినిమా వచ్చిన కొన్నాళ్లకు కంచె సినిమాలో నటించే అవకాశం దక్కింది. ఇండస్ట్రీలో అడుగు పెట్టి పదేళ్లు పూర్తి అవుతున్నా ఇప్పటికీ ఆఫర్ల కోసం ఈ అమ్మడు ఎదురు చూడాల్సి వస్తుంది. ఇలాంటి అందాల ఆరబోత ఫోటోలతో అయినా ఈ కంచె బ్యూటీకి ఆఫర్లు మరిన్ని రావాలని అభిమానులు కోరుకుంటున్నారు. నెట్టింట తెగ వైరల్ అవుతున్న ఈ ఫోటోలను మీరు ఒక లుక్కేయండి.

# గ్లోబల్‌గా ఇది పవర్ స్టార్ స్టామినా..!

పవన్ కళ్యాణ్ హీరోగా సాహో సుజీత్ దర్శకత్వంలో వచ్చిన ఓజీ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. రెగ్యులర్ సినీ ప్రేక్షకులు పెదవి విరిచినా, పవన్ కళ్యాణ్ వీరాభిమానులు మాత్రం ఓజీ సినిమాను నెత్తిన ఎత్తుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో రెండు వారాల పాటు ఓజీ ఫీవర్ ఓ రేంజ్ లో ఊపేసిన విషయం తెల్సిందే. ఓజీ సినిమాను కేవలం ఫ్యాన్స్ కోసమే అన్నట్లుగా దర్శకుడు సుజీత్ రూపొందించిన తీరు, దానికి తమన్ అందించిన సంగీతం మరో లెవల్ అన్నట్లుగా చెప్పుకోవచ్చు. తమన్ ప్రతి సీన్‌కు ఇచ్చిన ఎలివేషన్ చూసి చాలా మంది షాక్ అయ్యారు. పవన్ ఫ్యాన్స్ ను ఇప్పటి వరకు ఈ స్థాయిలో ఊపేసింది ఎవరూ లేరు అంటూ తమన్, సుజీత్ గురించి సోషల్ మీడియాలో ప్రముఖంగా చెప్పుకుంటున్నారు. ఇప్పుడు ఓజీ ఓటీటీలో సందడి చేస్తోంది. ప్రముఖ ఓటీటీ నెట్‌ఫ్లిక్స్‌లో ఓజీ సినిమా స్ట్రీమింగ్ ఇప్పటికే మొదలైంది. థియేట్రికల్ రిలీజ్ అయిన నాలుగు వారాల తర్వాత ఈ సినిమాను ఓటీటీలో నెట్‌ఫ్లిక్స్ స్ట్రీమింగ్ మొదలు పెట్టింది. థియేట్రికల్ రిలీజ్ సమయంలో చూసిన ప్రేక్షకులు, చూడని ప్రేక్షకులు అంతా కూడా నెట్‌ఫ్లిక్స్ లో ఓజీ ని తెగ స్ట్రీమింగ్ చేయడం ఖాయం అని మొదటి నుంచే అంతా అనుకున్నారు. అనుకున్నట్లుగానే ఓటీటీ లో ఓజీ సినిమాకు అద్భుతమైన స్పందన దక్కింది. నెట్‌ఫ్లిక్స్ ఇచ్చిన స్టాట్స్ ప్రకారం 23 అక్టోబర్ నుంచి 26 అక్టోబర్ వరకు ఏకంగా 3.2 మిలియన్‌ల వ్యూస్ ఓజీ సినిమా సొంతం చేసుకుంది. కేవలం నాలుగు రోజుల్లో ఈ స్థాయి వ్యూస్ రాబట్టడం ద్వారా పలు సినిమాల ఆల్ టైమ్ వ్యూస్ ను ఈ సినిమా క్రాస్ చేసిందని ఓటీటీ విశ్లేషకులు, సోషల్ మీడియాలో నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఇండియాలో హిందీ భాష చిత్రాలతో పాటు ఇతర భాషల చిత్రాలను వెనక్కి నెట్టి ఓజీ సినిమా నెం.1 స్థానంలో నిలిచింది. ఓజీ సినిమాను ఓటీటీలో అత్యధికులు చూస్తున్నారు అనేందుకు మరో



నిదర్శనం 11 దేశాల్లో ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్ టాప్ మూవీస్ జాబితాలో చోటు సొంతం చేసుకోవడం. ఇండియా కాకుండా ఇతర దేశాల్లో ఒక తెలుగు సినిమాను చూడటం విశేషం. అలాంటిది ఏకంగా 11 దేశాల్లో తెలుగు సినిమా టాప్ 10 లో నిలిచింది అంటే ఓజీ సత్తా ఏంటో, పవన్ కళ్యాణ్ స్టామినా ఏంటో అర్థం చేసుకోవచ్చు. ఇక గ్లోబల్‌గా నాన్ ఇంగ్లీష్ మూవీస్ లిస్ట్ లో టాప్ 5 లోనూ ఓజీ ఉండటం విశేషం. ఇంతగా ఓజీ ని నెట్‌ఫ్లిక్స్ లో ప్రేక్షకులు ఆధరిస్తున్నారు. ఓజీ సినిమా థియేట్రికల్ రిలీజ్ సమయంలో దక్కించుకున్న విజయం కంటే ఓటీటీలో దక్కించుకున్న విజయం పెద్దది అంటూ ఈ నెంబర్స్ ను చూపిస్తూ పవన్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో చర్చించుకుంటున్నారు.

## దుబాయ్ రూమర్స్.. నాగవంశీ సీరియస్ గానే!



టాలీవుడ్ యంగ్ అండ్ డైనమిక్ ప్రొడ్యూసర్ సూర్యదేవర నాగవంశీ గురించి అందరికీ తెలిసిందే. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై ఇప్పటికే అనేక సూపర్ హిట్ సినిమాలను నిర్మించి మంచి గుర్తింపు సంపాదించుకున్నారు. ఇప్పుడు పలు సినిమాలను రూపొందిస్తున్న ఆయన.. త్వరలో మాస్ జాతర మూవీతో సందడి చేయనున్నారు. అయితే రీసెంట్ గా నాగవంశీ.. సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ ను ఎదుర్కొన్న సంగతి విదితమే. ఓవైపు భారీ అంచనాల మధ్య రిలీజ్ చేసిన వార్-2 మూవీ డిజాస్టర్ గా మారడం.. మరోవైపు నిర్మించిన కింగ్ డమ్ సినిమా అంచనాలు అందుకోకపోవడంతో నాగవంశీని అనేక మంది నెటిజన్లు దారుణంగా ట్రోల్ చేశారు. రెండు సినిమాల వల్ల భారీ నష్టాలను మూటగట్టుకుని దుబాయ్ వెళ్లిపోయారని ఆరోపించారు. ఆస్తులు అమ్మేశారని రూమర్స్ స్ప్రెడ్ చేశారు. ఆ ప్రచారంపై నాగవంశీ చాలా సీరియస్ గా తీసుకున్నట్లు కనిపిస్తున్నారు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com